RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :327 మంగళవారం , మార్చి 24 , 2026, పేజీలు -20 వెల :5/-

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్
## మల్లు భట్టి విక్రమార్క



తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణలోని ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డీఏ బకాయిల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు స్పష్టతనిచ్చింది. అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ - మిగతా2లో

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి : ఎలివేటెడ్ కారిడార్లతో హైదరాబాద్ అద్భుత నగరంగా మారుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి ట్రాఫిక్ రద్దీ తగ్గేలా చూస్తున్నామని చెప్పారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్,ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నా మని వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించ లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు.

- మిగతా2లో



## ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి



తెలంగాణ పత్రిక ప్రతినిధి : పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. - మిగతా2లో

## తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపుపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తెలుగు రాష్ట్రాల్లో కౌన్సెలింగ్ పొడిగింపునకు సంబంధించి అనుమతి ఇవ్వకపోవడంపై వివరణ ఇవ్వాలని మెడికల్ కమిషన్‌కు సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు పీజీ కోర్సుల్లో చేరేందుకు సిద్దంగా ఉన్నారని, సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు - మిగతా2లో



## కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : నాలుగు అసెంబ్లీ ఎన్నికల వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీలకు ఉచిత ప్రసార సమయం కోసం డిజిటల్ వోచర్లను కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియోలో మాత్రమే ఈ ఉచిత ప్రసార అవకాశం ఉంటుంది. త్వరలో అస్సాం, కేరళ, - మిగతా2లో

## ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్
### బడ్జెట్ పై చర్చలె బిఆర్ఎస్ నేత హరీష్ రావు విమర్శలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి : గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఈ ప్రభుత్వం ఎన్నికల అజెండాలో, తొలి బడ్జెట్‌లో ప్రకటించి, తర్వాత దానిని రూ.12 వేలకు తగ్గించారని అన్నారు. మూడో పంటకు రైతుబంధు ఇవ్వాలని అడిగిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఒక సీజన్‌కే ఇస్తున్నారని అన్నారు. బడ్జెట్ పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు - మిగతా2లో



## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : క్యూనెట్ సంస్థ మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం చేస్తోందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనార్ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా మోసాలు చేస్తున్న క్యూనెట్ సంస్థపై దాడులు చేసి 32 మంది నిందితులను సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. సోమవారం క్యూనెట్ కేసుకు సంబంధించి బషీర్‌బాగ్ సీసీఎస్‌లో సజ్జనార్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. 1998 నుంచి క్యూనెట్ నిర్వాహకులు వివిధ రకాల పేర్లతో మోసాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. - మిగతా2లో



## దానం నాగేందర్ వ్యవహారం పై విచారణ



తెలంగాణ పత్రిక ప్రతినిధి : బీఆర్ఎస్ తరపున గెలిచి కాంగ్రెస్ లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ ఫిరాయింపు వ్యవహారం పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన పై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ పై సోమవారం విచారణ చేపట్టి - మిగతా2లో

## 'రీల్' లైఫ్‌లో నైనా సీఎం అవుతా..
## రేవంత్ రెడ్డిని నేనే ముఖ్యమంత్రిని చేశా

తెలంగాణ పత్రిక ప్రతినిధి : మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎక్కడ ఉంటే అక్కడ సందడి ఖాయం. తాజాగా తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో మీడియా ప్రతినిధులతో ముచ్చటించిన మల్లన్న, తన మనసులోని అసలు కోరికను బయటపెట్టారు. రాజకీయంలో సీఎం ఎలాగూ కాలేను, కనీసం వెండితెరపై అయినా ముఖ్యమంత్రి పాత్ర పోషించాలని తనకు బలంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. సినిమాల్లో సీఎం రోల్ వస్తే చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అలా అయినా తన కోరికను - మిగతా2లో



## పెన్షనర్లను వేధిస్తున్న ప్రభుత్వం
### అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ సభ్యుల వాకౌట్



తెలంగాణ పత్రిక ప్రతినిధి : ప్రభుత్వ ఉద్యోగలు జీతభత్యాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా సభ నుంచి వెళ్లిపోయారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడంలో అలసత్వం వహించడం, పీఆర్సీ డీఏ విషయంలో సీపీఎస్ - మిగతా2లో

## ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ మల్లు భట్టి విక్రమార్క

-మొదటిపేజీ తరువాయి

గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన మూడు డీఏ బకాయిలను తమ ప్రభుత్వం త్వరలోనే క్లియర్ చేయబోతున్నట్లు ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ. 40 వేల కోట్లకు పైగా బిల్లులను పెండింగ్‌లో పెట్టిందని, అందులో ఉద్యోగులకు చెల్లించాల్సిన వాటానే రూ. 4,571 కోట్లు ఉందని భట్టి విక్రమార్క వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బకాయిలను మానవతా కోణంలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రిటైర్మెంట్ ప్రయోజనాలను కూడా గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, వాటిని కూడా త్వరలోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిఒనెల ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని, అలాగే ఉద్యోగుల కోసం క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కూడా అందజేశామని గుర్తు చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో పీజీ మెడికల్ సీట్ల భర్తీ

-మొదటిపేజీ తరువాయి

సీట్లు వృథా కాకుండా చూడాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. సీట్ల భర్తీ కౌన్సెలింగ్ పొడిగింపు అంశంపై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖాళీగా ఉన్న మెడికల్ పీజీ సీట్ల భర్తీ వ్యవహారంపై వైద్య విద్య కళాశాల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఫిబ్రవరి 28వ తేదీతో కౌన్సెలింగ్ ముగిసిందని, అయితే ఆ తేదీకి ఆంధ్రప్రదేశ్‌లో 246 సీట్లు, తెలంగాణలో 377 పీజీ సీట్లు భర్తీ కాలేదని న్యాయస్థానం దృష్టికి కాలేజీ యాజమాన్యాలు తీసుకువచ్చాయి. వీటిలో ఏపీలో సుమారు 45 కన్వీనర్ కోటా సీట్లు కూడా ఉన్నాయని జస్టిస్ పీఎస్ నర్సింహ, జస్టిస్ అలోక్ అరాథే ధర్మాసనం దృష్టికి యాజమాన్యాల తరపు న్యాయవాదులు తీసుకువచ్చారు. కాలేజీల్లో చేరేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని, కానీ గడువు ముగియడంతో కౌన్సెలింగ్ ముగించారని యాజమాన్యాలు ప్రస్తావించాయి. గడువు పెంచాలని ఫిబ్రవరి 28వ తేదీకి ముందే జాతీయ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ)కి సంబంధిత యూనివర్సిటీలు, కాలేజీలు విజ్ఞప్తి చేశాయి. యాజమాన్యాలు విజ్ఞప్తి చేసినా ఎన్ఎంసీ నుంచి ఎలాంటి సమాధానమూ రాలేదని కోర్టుకు న్యాయవాదులు చెప్పారు.

## మల్టీలెవల్ మార్కెటింగ్ పేరిట ఘరానా మోసం

-మొదటిపేజీ తరువాయి

ప్రొడక్ట్ ముందు చూపెడుతూ వెనకాల మోసం చేసి డబ్బులు దండుకోవడమే క్యూనెట్ సంస్థ నిర్వాహకుల అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ నగరంలో 22 మంది బాధితులు తెలిపిన వివరాల మేరకు కేసులు నమోదు చేశామని అన్నారు. క్యూనెట్ కీలక ఆధారాల కోసం 30 టీమ్‌లతో ఈ కేసును ఛేదించామని తెలిపారు. సిద్దిపేటలో హరికృష్ణ అనే బాధితుడు రూ.5 లక్షలు మోసపోయారని అన్నారు. హరికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్యూనెట్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారించామని చెప్పుకొచ్చారు. క్యూనెట్ సంస్థ చెప్పేది ఒక్కటని, చేసేది ఇంకొకటంటూ బాధితుడు సూసైడ్ నోట్ రాసి చనిపోయారని అన్నారు. వెల్‌నెస్ ప్రొడక్ట్స్, బిస్కెట్స్, హెల్త్‌ఫుడ్స్ తయారీ పేరిట ప్రజల్లోకి వెళ్తూ ట్రాప్‌లోకి దించుతున్నారని సీపీ సజ్జనార్ తెలిపారు. క్యూనెట్ సంస్థలో చేరే వ్యక్తులకు ముందు ఇష్టపూర్వకంగా చేరుతున్నామని బాండ్ పేపర్లపై రాయించు కొన్న తర్వాతే ఈ సంస్థలోకి తీసుకుంటారని తెలిపారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను చేస్తూ వాళ్లకు ప్రొడక్ట్ చూపెట్టి సైడ్ ఇన్‌కమ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారన్నారు. ఉద్యోగస్థులు పెట్టుబడి పెట్టడానికి డబ్బులు లేకపోతే వాళ్లే ప్రైవేట్ ÷నాన్స్ ద్వారా ఇప్పించి అధికంగా డబ్బులు వసూలు చేశారని తెలిపారు. నెలరోజులుగా క్యూనెట్ సంస్థపై దర్యాప్తు చేసి పూర్తి స్థాయిలో ఆధారాలను సేకరించి అరెస్ట్ చేశామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 32 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. 32 మందిలో 11 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. చాలామంది ఇండియన్ డైరెక్ట్ ఏర్పడి బిజినెస్ చేస్తున్నారని అన్నారు. డైరెక్ట్ ప్రోడక్ట్ సెల్లింగ్ పేరుతో మనీ స్కాంలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

## దానం నాగేందర్ వ్యవహారం పై విచారణ

-మొదటిపేజీ తరువాయి

ఆయన పై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా ఈ నోటీసులపై వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గతంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, దానం నాగేందర్ పార్టీ మారలేదని ఇచ్చిన తీర్పును ఆయన తన పిటిషన్‌లో సవాల్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 'బి-ఫామ్'పై పోటీ చేశారని, ఇది పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని మహేశ్వర్ రెడ్డి వాదించారు. ఈ నేపథ్యంలో స్పీకర్ తీర్పును రద్దు చేసి, దానంపై అనర్హత వేటు వేయాలని కోర్టును అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, ప్రతివాదులుగా ఉన్న దానం నాగేందర్‌తో పాటు అసెంబ్లీ స్పీకర్‌కు కూడా నోటీసులు ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను ఏప్రిల్ 16వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా దానం నాగేందర్, స్పీకర్ తమ వివరణలను కోర్టుకు సమర్పించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన ఈ అంశంపై హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది.

## పెన్షనర్లను వేధిస్తున్న ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగుల పట్ల ఈ ప్రభుత్వం చూపిస్తున్న మోసపూరిత వైఖరికి సభ నుండి వాకౌట్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గళమెత్తారు. వారి పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు కేపీ వివేకానందా , కల్వకుంట సంజయ్ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ నెలకు రూ.700 కోట్ల బకాయిలను చెల్లిస్తామని చెప్పి , ఇంతవరకు చెల్లించలేదని ఆరోపించారు. ఎంతోమంది ఉద్యోగులు వారి మనోవేదనను చెప్పుకోలేక, ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారురని, 5 డీఏలు ఎప్పుడు ఇస్తారని ఎమ్మెల్యే సంజయ్ ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని కోరారు.

# హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి

రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులైలోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశంలో ఐదు మెట్రో నగరాలైన హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు అత్యంత కీలకమైనవని చెప్పుకొచ్చారు. పెట్టుబడులను నగరాల నిర్మాణం, నిర్వహణ నిర్దేశిస్తాయని అన్నారు.

# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

-మొదటిపేజీ తరువాయి

ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొ చ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది. పశ్చిమాసియా ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారు. వాణిజ్య నౌకల్లోనూ అనేకమంది భారతీయ సిబ్బంది పనిచేస్తున్నారు. వారికి అవసరమైన సాయం అందిస్తున్నాం. భారత దౌత్య కార్యాలయాలు సాధ్యమైనంత తోడ్పాటు అందిస్తున్నాయి. ఈ ప్రాంతంలోని దేశాధినేతల తో ఇప్పటికే రెండుసార్లు మాట్లాడాను అని అన్నారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. యుద్ధం మొదలైనప్పటి నుంచి 3.75 లక్షల మంది భారతీయులు అక్కడి నుంచి స్వదేశానికి చేరుకున్నారు. అదేవిధంగా దాదాపు వెయ్యిమంది విద్యార్థులు తిరిగి వచ్చారు. యుద్ధ ప్రభావిత దేశాల్లో సీబీఎస్ఈ ఇప్పటికే 10, 12వ తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేసింది. పశ్చిమాసియా పరిణామాల విషయంలో కేంద్రం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. అన్ని విధాలా సహాయం అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అలాగే దేశీయంగా ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచుతున్నాం. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా జరిగేలా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాదారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాం. గతంలో 27 దేశాల నుంచి ఇంధనాన్ని దిగుమతి చేసుకునేవాళ్లం. ఇప్పుడు ఆ సంఖ్య 41కి పెరిగింది. మనవద్ద ప్రస్తుతం 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. వీటిని 65 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పెంచే దిశగా కృషి చేస్తున్నాం అని వివరించారు. ఇంధనంలో ఇథనాల్ కలపడాన్ని పెంచడం ద్వారా ఏటా ముడి చమురు దిగుమతులను 4.5 కోట్ల బ్యారెళ్ల మేర తగ్గించగలిగాం. ప్రభుత్వ, పారిశ్రామిక రంగాల సంయుక్త కృషితో.. ఈ సంక్షోభం వల్ల తలెత్తే సవాళ్లను దీటుగా ఎదుర్కోగలమనే నమ్మకం ఉంది. యూరియా, ఇతర ఎరువుల విషయంలో రైతులకు సాధ్యమైనంతమేర సాయం అందిస్తూనే ఉంటాం. చర్చలు, దౌత్యం ద్వారా పశ్చిమాసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం సాధించేలా అన్ని పక్షాలను ప్రోత్సహిస్తున్నాం అని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

-మొదటిపేజీ తరువాయి

త్వరలో అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఉచిత ప్రసార అవకాశం కల్పించింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని 39ఏ సెక్షన్ కింద రాజకీయ పార్టీలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్టు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు ఐటీ ఎ÷-లాట్‌ఫాం ద్వారా ఈ డిజిటల్ టైమ్ వోచర్లు జారీ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ బ్రాడ్‌కాస్ట్ విండో అభ్యర్థుల జాబితా విడుదలైన తేదీ నుంచి ప్రారంభమై పోలింగ్‌కు రెండ్రోజుల ముందు వరకూ కొనసాగుతుందని తెలిపింది. రాష్ట్ర/యూటీ స్థాయిలో పారదర్శకంగా డ్రా నిర్వహించడం ద్వారా బ్రాడ్‌కాస్ట్ స్లాట్‌లు నిర్ధారిస్తారు. ప్రతి పార్టీకి దూరదర్శన్, అల్ ఇండియా రేడియాలో 45 నిమిషాల ఉచిత ప్రసార సమయం కేటాయిస్తారు. గత అసెంబ్లీ సమయంలో పార్టీల పనితీరు ఆధారంగా కూడా అదనపు ప్రసార సమయం కేటాయించే వీలుంటుంది. సాంకేతిక, రెగ్యులేటరీ ప్రమాణాలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు ట్రాన్స్‌క్రిప్టులు, రికార్డింగ్‌లను ముందుగానే సమర్పించాల్సి ఉంటుంది. ఆయా రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలను సమష్టిగా వ్యక్తం చేసేందుకు వీలుగా ప్రసార భారతి ప్యానల్ డిస్కషన్లు, డిబేట్లను కూడా నిర్వహిస్తుంది. చిత ప్రసార సమయం కేటాయింపు ద్వారా రాజకీయ పార్టీలు తమ విధానాలను, ప్రచారాన్ని ప్రజల్లోకి సులభంగా తీసుకువెళ్లవచ్చని ఈసీఐ భావిస్తోంది. ఇది ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచి, సమాన అవకాశాలు కల్పించే డిజిటల్ చొరవగా పేర్కొంటోంది. ఇటీవల ఐదు రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించింది. కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుండగా, తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగుతుంది. పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ ఉంటుంది. నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో మే 4న ఫలితాలు వెలువడతాయి.

# ఎన్నికల అజెండా విస్మరించిన కాంగ్రెస్

-మొదటిపేజీ తరువాయి

ఒక సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టి రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఎద్దేవా చేశారు. ' మొదటి బ్జడెట్‌లో పెట్టినట్లు ఎకరాకు రూ.15వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలి. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారు. రెండు బడ్జెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైంది. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని, రెండు బ్జడెట్‌లలో పెట్టారు. ఒక్కసారి కూడా ఇవ్వలేదు. జాబ్ క్యాలెండర్ త్వరలోనే ప్రారంభిస్తామని గత బ్జడెట్‌లో చెప్పారు. ఈసారి ఆ ప్రస్తావనే లేదని హరీశ్‌రావు అన్నారు. ఈ మేరకు అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ సర్కారుపై నిప్పులు చెరిగారు. బ్జడెట్‌పై చర్చలో భాగంగా అసెంబ్లీలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో లోపాలను ఆయన ఎండగొట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క సీజన్ కూడా ఎగ్గొట్టకుండా రైతుబంధు ఇచ్చామని మాజీ మంత్రి హరీశ్‌రావు చెప్పారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మూడు సీజన్‌లలో రైతు భరోసాను ఎగ్గొంటిందని అన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం సందర్భంగా తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.15 వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారని, ఈ మేరకు ఎన్నికల అజెండాలో కూడా పెట్టారని హరీష్‌రావు గుర్తుచేశారు. తొలి బ్జడెట్‌లో ప్రకటించి, ఆ తర్వాత దాన్ని రూ.12 వేలకు తగ్గించారని మండిపడ్డారు. మా ప్రభుత్వాన్ని మూడో పంటకు కూడా రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఒక ఒక పంటకే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. ఏటా ఒక సీజన్‌కే రైతు భరోసా ఇస్తూ.. రుణామాఫీ చేశామని గొప్పలు చెప్పుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.'మొదటి బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో పెట్టినవి కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఉన్నప్పుడు మాత్రమే రైతుభరోసా, పంటల బోనస్ ఇస్తున్నారని విమర్శించారు. రెండు బ్జడెట్లలో పెట్టిన పంటల బీమా ఈ బ్జడెట్‌లో మాయమైందని అన్నారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని కూడా రెండు బడ్జెట్‌లలో పెట్టారని, కానీ ఒక్కసారి కూడా ఇవ్వలేదని చెప్పారు.

## 'రీల్' లైఫ్‌లోనైనా సీఎం అవుతా.. రేవంత్ రెడ్డిని నేనే ముఖ్యమంత్రిని చేశా

-మొదటిపేజీ తరువాయి

సినిమాల్లో సీఎం రోల్ వస్తే చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అలా అయినా తన కోరికను తీర్చుకుంటానని నవ్వుతూ చెప్పారు. 'రెడ్డి సామాజిక వర్గంలో రేవంత్ రెడ్డి తప్ప మరో పవర్‌ఫుల్ లీడర్ లేరని గతంలోనే చెప్పాను. ఒక రకంగా ఆయన్ను సీఎం చేసింది నేనే" అంటూ తనదైన శైలిలో చమత్కరించారు. రాజకీయాలు ఎలా ఉన్నా, తాను రేవంత్ రెడ్డి అన్నదమ్ములమేనని ఆయన స్పష్టం చేశారు.సినిమాలపై తనకున్న మక్కువను వివరిస్తూ.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో తనకు విలన్ పాత్ర ఆఫర్ వచ్చిందని మల్లారెడ్డి వెల్లడించారు. దర్శకుడు హరీశ్ శంకర్ స్వయంగా అడిగినప్పటికీ, విలన్ వేషం వేయడం ఇష్టం లేక తాను సున్నితంగా తిరస్కరించానని చెప్పారు. విలన్ కంటే తనకు సీఎం లాంటి పవర్‌ఫుల్ పాత్రల పైనే ఆసక్తి ఉందని ఆయన హింట్ ఇచ్చారు.

# రామన్నగూడెం భూ వివాదం: హామీ అమలు కోసం ఆదివాసీల ఆగ్రహం

**-డిప్యూటీ సీఎం మాట నిలబెట్టాలి**
**- శంకర్ మద్దతుతో ఉధృతమైన పోరాటం**
**-హామీ ఇచ్చి మూడేళ్లు... అమలు ఎక్కడ?**





**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23 (తెలంగాణ పత్రిక):**

అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామంలో 17-07-2022న జరిగిన సభలో అప్పటి సీఎల్పీ లీడర్, ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదివాసీల భూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల హక్కులను కాపాడతామని చెప్పిన ఆ మాటలు ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశమయ్యాయి. అయితే మూడు సంవత్సరాలు గడిచినా ఆ హామీ అమలు కాలేదని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎనిమిదో రోజుకు చేరిన నిరవధిక దీక్ష: భూ సమస్య పరిష్కారం కోసం రామన్నగూడెం ఆదివాసీలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష ఈరోజుతో ఎనిమిదో రోజుకు చేరుకుంది. సమస్యకు శాశ్వత పరిష్కారం వచ్చే వరకు వెనక్కి తగ్గబోమని వారు స్పష్టం చేస్తున్నారు. పట్టాలు ఇచ్చిన భూములపై వివాదం: గ్రామంలోని సర్వే నంబర్లు 30, 36, 39లో ఉన్న 1039.39 గుంటల భూమిని 1981లో మరియు 1994--98 మధ్యకాలంలో ప్రభుత్వమే పట్టాలుగా ఇచ్చినట్లు ఆదివాసీలు చెబుతున్నారు. అప్పటి నుంచి ఈ భూముల్లో పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్నామని, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా పొందుతున్నామని తెలిపారు. అటవీ అధికారుల వేధింపుల ఆరోపణలు: ఇటీవల అటవీ శాఖ అధికారులు ఈ భూములను తమ పరిధిలోకి తీసుకోవాలని ప్రయత్నిస్తూ కేసులు నమోదు చేయడం, వేధింపులకు గురిచేయడం జరుగుతోందని ఆదివాసీలు ఆరోపిస్తున్నారు. సమాచార హక్కు చట్టం కింద వచ్చిన సమాధానంలో ఈ భూములు అటవీ పరిధిలో లేవని స్పష్టమైనప్పటికీ, సమస్య ఇంకా కొనసాగుతుండడం గమనార్హం. "హామీ నిలబెట్టాలి" -- ఆదివాసీల డిమాండ్ : ప్రస్తుతం డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న భట్టి విక్రమార్క వెంటనే జోక్యం చేసుకుని గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆదివాసీలు డిమాండ్ చేస్తున్నారు. భూములపై పూర్తి హక్కులు కల్పించాలని, ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న వివాదానికి ముగింపు పలకాలని కోరుతున్నారు. శంకర్ మద్దతుతో బలపడుతున్న ఉద్యమం. ఈ పోరాటానికి బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కురిమల శంకర్ మద్దతు ప్రకటించారు. ఆదివాసీలకు ఇప్పటికే ఇచ్చిన పట్టాలను తిరస్కరించడం అన్యాయమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మద్దతు కోరుతున్న ఆదివాసీలు. ఈ పోరాటానికి ప్రజాసంఘాలు, ఆదివాసీ సంఘాలు, రాజకీయ పార్టీలు, తెలంగాణ ఉద్యమకారులు మద్దతు ఇవ్వాలని ఆదివాసీలు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా అధికారులు, ప్రభుత్వం వెంటనే స్పందించి రామన్నగూడెం ఆదివాసీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం -- సిరిసిల్ల లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆగ్రహం

**-కామారెడ్డి హామీలు అమలు కాలేదు**
**- నిధుల కేటాయింపులపై విమర్శలు**
**-తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్లలో ర్యాలీ**






**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో బీసీలకు తగిన నిధులు కేటాయించలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని పార్టీ నేతలు విమర్శించారు.డిక్లరేషన్ ప్రకారం ప్రతి ఏడాది బీసీల అభివృద్ధికి 20,000 కోట్లు కేటాయిస్తామని ప్రకటించినప్పటికీ, ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం 12,000 కోట్లకే పరిమితం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. అదేవిధంగా బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పి దానిని పక్కన పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో సుమారు 60 శాతం జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో కేవలం 6 శాతం నిధులు మాత్రమే కేటాయించగా, తక్కువ శాతం ఉన్న వర్గాల చేతిలో అధిక శాతం బడ్జెట్ ఉండటం సామాజిక న్యాయానికి విరుద్ధమని వారు ప్రశ్నించారు.ఈ అన్యాయాలపై నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో నల్ల బ్యాడ్జీలతో ఆందోళనలు చేపట్టాలని పార్టీ పిలుపునిచ్చింది.ఈ నేపథ్యంలో సిరిసిల్ల జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో దండు వినోద్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ మీట్ నిర్వహించి తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు దేవరాజు, కలికోట రేణుక, గుండేటి శేఖర్, కోదూరి శ్రీహరి, దూడం సత్యం,నర్మేట స్వాతి, వేణు, చిట్టిపెల్లి ఆంజనేయులు కార్యకర్తలు పాల్గున్నారు.

# గీత పారిశ్రమ సహకార సంఘంలో అవినీతికి పాల్పడుతున్న వ్యక్తుల పై అధికారులు చట్టరీత్యా చర్య తీసుకోవాలి

**-టిసిఎస్ అధ్యక్షులు శంకర్ గౌడ్ డిమాండ్.**

**కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 23.**

కోటగిరి మండల కేంద్రంలో ఏ.ఎస్ ఫంక్షన్ హాల్ లో కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా టిసిఎస్ అధ్యక్షులు డి. శంకర్ గౌడ్ మాట్లాడుతూ..... కోటగిరి సహకార సంఘం గ్రూపు సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 242 గల గ్రూప్ సొసైటీలో 60 కల్లుగీత కార్మికులా కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారా న్నారు. గత రెండు సంవత్సరాల నుండి కోటగిరి డిపో యాజమాన్యం డి. సాయ గౌడ్ క్యాషియర్ గా డి. శ్రీధర్ గౌడ్ కొనసాగుతున్నారన్నారు. కోటగిరి డిపో ఆదాయ వ్యయం జమ ఖర్చులు లెక్కలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. గత రెండు సంవత్సరాల నుండి లక్షల రూపాయలు దోచుకొని దాచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. షేర్ పార్టనర్లకు లెక్కలు చెప్పకుండా అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తూ ఇటు గీత కార్మికుల అటు సొసైటీ సభ్యులకు విభజించి పాలిస్తున్నారని మండి పడ్డారు . చీమలన్నీ పుట్ట పెట్టుకుంటే అందులో విష నాగులు పండుకున్నట్టుగా తండ్రి కొడుకులు కల్లు సొసైటీనీ చేతిలో తీసుకొని ఇష్టరాజంగా పాలిస్తున్నారాన్నారు. అవినీతికి పాల్పడుతూ రాజ్యమేలుతున్నారు. నష్టాలు లాభాలు చూపించకుండా సొసైటీ సభ్యులకు డబ్బులు పంచకుండా రోజువారీగా వచ్చిన డబ్బులతో విలాసమైన జీవితాలు గడుపుతున్నారు . అవినీతికి పాల్పడుతున్న తండ్రి కొడుకుల పై చట్ట రిత్యా చర్య తీసుకోవాలన్నారు.ఈ విషయంపై నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ కు



లిఖితపూర్వంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈరోజు నుంచి కోటగిరి గీత పరిశ్రమ సహకార సంఘం గ్రూపు సొసైటీ నీ పాలకవర్గం ద్వారా కొనసాగుతుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు.ఏ. విఠల్ గౌడ్, టి.సి. ఎస్ ఉపాధ్యక్షులు. ఆర్.అరుణ్ కుమార్ గౌడ్, కార్యదర్శి . ఎస్.సాయి బాబా గౌడ్, గౌడ సంఘం నాయకులు. ఆర్.శ్యామ్ సుందర్ గౌడ్, ఆర్.రమేష్ గౌడ్, ఏం.నాగ గౌడ్, ఎస్.శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విద్య, ఉపాధి హక్కులకై పోరాడుదాం

**-ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజు గురు, సుఖదేవుల 95వ వర్ధంతి**
**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్**
**-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం రోజున భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డివైఎఫ్ఐ) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ లు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులని అన్నారు వారి పోరాట స్ఫూర్తితో నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటం చేసి విద్య ఉపాధి హక్కులను సాధించుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేశారని భగత్ సింగ్ బాటలోనే రాజు గురు, సుఖదేవులు పయనించారని అన్నారు. భగత్ సింగ్ కుటుంబ నేపథ్యం చిన్నప్పటినుంచి స్వాతంత్ర పోరాటంలో ఉన్నందున భగత్ సింగ్ చిన్నతనం నుంచే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు . ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో దేశ యువతను ఏకం చేసి స్వాతంత్ర ఉద్యమం వైపు నడిపించారని అన్నారు జలియన్ వాలాబాగ్, చౌరీ చౌర, సహాయ నిరాకరణ ఉద్యమం వంటి సంఘటనల ద్వారా బ్రిటిష్ పార్లమెంటుపై పొగ బాంబు వేసి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో బ్రిటిష్ ప్రభుత్వాన్ని భయపెట్టారని అన్నారు బ్రిటిష్ ప్రభుత్వం మార్చి




23న భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవులను ఉరితీసారని తెలిపారు. వారి ఆశయ సాధన కోసం నేతి యువత విద్యార్థులు పాటుపడలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, శ్రీరాముల సంజన, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ ,కార్యదర్శి రమణ, ఐద్వా కార్యదర్శి విమల ,ఎస్ఎఫ్ఐ. నాయకులు నవీన్, సతీష్, శివ, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు ముందస్తు అరెస్ట్




**కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 23**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈరోజు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగింది అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా కథలాపూర్ మండల బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సిగ్గు చేటు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 6గ్యారెంటీలను అమలు చేయాలి లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఈ ఉద్యమాన్ని ఉదృతం చేస్తుందని తెలియజేస్తున్నాం.

# నాయి బ్రాహ్మణుల వృత్తి రక్షణకు వెంటనే జీఓ విడుదల చేయాలి

**-సిద్దిపేట సభలో సీఎం వ్యాఖ్యలకు ధన్యవాదాలు**
**- కడియాల సత్యనారాయణ**

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 23:(తెలంగాణా పత్రిక )**



నిన్న సిద్దిపేటలో నిర్వహించిన బహిరంగ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయి బ్రాహ్మణుల వృత్తిపై చేసిన వ్యాఖ్యలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం స్వాగతించింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాలు సత్యనారాయణ మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణుల సంప్రదాయ వృత్తిని ఇతర కులస్తులు చేపడుతున్నారని ముఖ్యమంత్రి స్వయంగా గుర్తించడం అభినందనీయం అన్నారు. తమ వృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే, నాయి బ్రాహ్మణులు జీవనోపాధి కోల్పోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వారికి న్యాయం చేయాలంటే ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా నాయి బ్రాహ్మణుల వృత్తిని అదే వర్గానికి పరిమితం చేస్తూ ప్రత్యేక జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నాయి బ్రాహ్మణుల ఆర్థిక స్థితి రోజురోజుకూ దిగజారుతోందని, వృత్తి పరిరక్షణ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటేనే ఈ వర్గానికి న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం మాటల్లో కాకుండా కార్యాచరణలో కూడా తమ పట్ల చిత్తశుద్ధి చూపించాలని, నాయి బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక విధానాలు తీసుకురావాలని సంఘం నాయకులు కోరారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ



**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని గీతా నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఏ, బీ వింగ్ పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా పరిశీలించారు సౌకర్యాలను పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు.

# సిరిసిల్ల జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్ ద్వారా హెచ్చరిక

**-రంగంలోకి బాంబు స్క్వాడ్.. కోర్టు ప్రాంగణంలో ముమ్మర తనిఖీలు**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన న్యాయస్థానానికి గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు రావడంతో సోమవారం ఉదయం తీవ్ర కలకలం రేగింది. కోర్టు అధికారిక ఈ-మెయిల్‌కు పంపిన సందేశంలో దుండగులు కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు, అది పేల్చివేస్తామని హెచ్చరించారు.ఈ మెయిల్‌ను గమనించిన కోర్టు సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులు మరియు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కోర్టు ప్రాంగణాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.తదుపరి చర్యగా డాగ్ స్క్వాడ్ మరియు బాంబు డిస్పోజల్ బృందాలు రంగంలోకి దిగాయి. కోర్టు గదులు, పరిసర ప్రాంతాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో గంటల తరబడి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తీసుకునేందుకు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

నిర్మల్ జిల్లా తెలంగాణ పత్రిక మార్చి 23



నిర్మల్ లోని బిజెపి అ పార్టీ కార్యకర్తలు, నాయకులను సోమవారం ఉదయం పట్టణ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు . తెలంగాణ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంకు వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల గొంతులను అణిచివేస్తుందని పలువురు బిజెపి పార్టీ నాయకులు అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలిచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు.

# సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలి.

-ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 23 ( తెలంగాణ పత్రిక )



సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే ప్రతి ఒక్క అధికారి, ప్రభుత్వ సిబ్బంది సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ప్రభుత్వ కార్యాలయాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ,కార్యాలయాల్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. కార్యాలయంలో నిరుపయోగంగా (పాడైన) ఉన్న పాత స్కానర్ , ప్రింటర్ మొదలైన సామాగ్రి తొలగించాలని కలెక్టర్ సూచించార. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలను ఎక్కువ సమయం ఎదురు చూసేలా చూడవద్దని, వారి దరఖాస్తులను మానవతా దృక్పథంతో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రకాష్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ఘనంగా భగత్ సింగ్ 95 వ వర్ధంతి

కామారెడ్డి ,మార్చ్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ. వలస వాదుల పాలన అంతంకావాలని, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కోసం ఉద్యమించి, ఉరితాడును మాలగా స్వీకరించి మా జీవితాలు సిద్ధాంతాల కన్నా గొప్పకాదు, బ్రిటిష్ వారిని దేశం నుండి తరిమికొట్టాలని దేశం కోసం ప్రాణాలు అర్పించిన సర్దార్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ లు మరణించి నేటికీ 95 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ప్రజల హృదయాల్లో నేటికీ నిలిచిపోయారు నేటి యువత భగత్ సింగ్, రాజు గురు సుఖదేవ్ ల స్ఫూర్తితో ఈ దేశం కోసం, ఈ ప్రజల హక్కుల కోసం, ఈ సంపాదన ఈ దేశ ప్రజలకే చెందే విధంగా మరో పోరాటాలకు సంసిద్ధం కావడమే భగత్ సింగ్, రాజుగురు సుఖదేవులకు నిజమైన నివాళులు అర్పించడంజరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు శ్రీనివాస్ కొమురయ్య ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు బీమా పథకాలు వరం

## మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక



ప్రధానమంత్రి సురక్షిత బీమా యోజన (పి.ఎమ్.ఎస్.బి.వై), ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం (పి.ఎమ్.జె.జె.బి.వై) దరఖాస్తు ఫారాలను కోనరావుపేట మాజీ ఎంపీపీ, ప్రముఖ సామాజిక రాజకీయవేత్త ఎదురుగట్ల చంద్రయ్య ఆవిష్కరించి, ప్రజలకు ఉచితంగా అందజేశారు. వెంకంపేటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఆర్థిక లాభం చేకూర్చే ఈ పథకాలు ఆపద సమయంలో నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తాయన్నారు. కుటుంబ యజమానికి ఏదైనా ప్రమాదం జరిగినా లేదా మరణించినా, భార్యాపిల్లలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఈ ఇన్సూరెన్స్ పాలసీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాల ద్వారా నేరుగా అమలవుతున్న ఈ సామాజిక భద్రతా పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు అంబాల మల్లేశం, వేముల మార్కండేయులు, కల్లూరి శంకర్ మరియు వెంకంపేట గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నరేగా సిసి రోడ్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-నరేగా అభివృద్ధి పనులు మార్చి 28 నాటికి పూర్తి.

పెద్దపల్లి,ప్రతినిధి మార్చి23 ( తెలంగాణ పత్రిక )

నరేగా ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు మార్చి 28 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నరేగా ద్వారా చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నరేగా క్రింద 25.77 కోట్ల రూపాయలతో చేపట్టిన 398 సిసి రోడ్డు, ఇతర అభివృద్ధి పనులను మార్చి 28 నాటికి పూర్తి చేసి నెలాఖరు లోపు 14 కోట్ల బిల్లుల చెల్లింపు చేయాలని కలెక్టర్ ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, ఈఈ పంచాయతీ రాజ్ శంకరయ్య, డీఈ, ఏఈ లు సంబంధిత ధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఏర్పాటయి రెండు సంవత్సరాలైనా అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు

-కామారెడ్డిమాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి ,మార్చ్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి రెండు సంవత్సరాలు దాటిన ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు నోచుకోవడం లేదని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అలాగే ఉండిపోయాయని కామారెడ్డిమాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. సోమవారం కామారెడ్డి లోని తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు ఇంకా ఎంత సమయం పడుతుందని, ఆరు గ్యారెంటీలకు సంబంధించిన సంతకం చేసి పత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కనబడటం లేదని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్దన్ ప్రశ్నించారు.. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చాక మూడవ సారి అసెంబ్లీలో ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 3 లక్షల 24 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను చట్టం చేసి అమలు చేస్తామని చెప్పి ఈ బడ్జెట్ లో కూడా చట్టబద్ధత తేలేదన్నారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ వంద శాతం చేశామని నిరూపిస్తే నేను ముక్కు నెలకు రాస్తా అని ప్రభుత్వం కి సవాల్ విసిరాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టిడం జరిగిందని, రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయం పంటలకు పెట్టే సమయంలో కాకుండా పంటలు కోసేటప్పుడు ఇస్తుందన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని, ఎన్నికల సమయంలో దేవుళ్ళ పై ఒట్లు వేసి దేవుళ్ళను సైతం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు. ఆరు గ్యారెంటీలపై ఈ రెండు రోజుల్లో పార్టీ తరపున అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు పెట్టబోతున్నట్లు తెలిపారు. ఈ బడ్జెట్ పూర్తిగా పేదలకు అన్యాయం చేసే విధంగా ఉందన్నారు.

# అవినీతి, అరాచక, కమిషన్ల పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు... అసెంబ్లీ ముట్టడి

-ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది.

-ఇదే కాంగ్రెస్ కొత్త డెమోక్రసీ మోడల్!

-ప్రశ్నిస్తే ప్రజాస్వామ్యం బలపడాలి...

-కానీ ఇక్కడ ప్రశ్నించే వాళ్లను అక్రమ అరెస్ట్ చేస్తేనే 'ఫ్రెండ్లీ పోలీస్' డ్యూటీ పూర్తి అయినట్టే!

-నిరంకుశ అవినీతి, కమిషన్ల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి అసెంబ్లీ కార్యమానికి ...

-మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్ మెడలు వంచుదాం..

నర్సంపేట మార్చి 23 తెలంగాణ పత్రిక

ప్రజాస్వామ్యం గేటు వద్దే 'ప్రివెంటివ్ అరెస్ట్'! ఇదేనా మీ 'ప్రజా ప్రభుత్వం'? లేక 'ప్రశ్నల భయం' ప్రభుత్వమా? అక్రమ అరెస్టులతో భయపెట్టలేరు... పోరాటం ఆగదు గూడూరు సందీప్,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించనున్న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి హాజరవ్వడానికి సిద్ధమవుతున్న నర్సంపేట పట్టణ బిజెపి నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండించి ఘాటుగా విమర్శించిన బీజేపీ నాయకులు .ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ఆ హక్కులను అణగదొక్కేందుకు ప్రభుత్వం ఇలాంటి అక్రమ చర్యలకు దిగడం దారుణమని అన్నారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్న నాయకులను ముందుగానే నిర్బంధించడం ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీజేపీ నాయకులు మండిపడ్డారు. అయితే ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపలేరని, రైతులు, నిరుద్యోగులు, మహిళల సమస్యలపై పోరాటం బీజేపీ కొనసాగిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు ఈ అక్రమ అరెస్టులో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డపెల్లి



నరసింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, మాజీ బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ జూలూరు మనీష్ గౌడ్, యు మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్ గౌడ్,పట్టణ ఉపాధ్యక్షుడు ఠాకూర్ విజయ్ సింగ్, ఎస్టి మోర్చా నాయకులు భానోత్ రాజేందర్, బిజెపి కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించాలి









-జిల్లా కలెక్టర్ అంకిత్.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 23

జిల్లా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి పంటల దిగుబడులను గణనీయంగా పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. సోమవారం రామవరం కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంట వ్యాధి నివారణకు సంబంధించి నిర్వహిస్తున్న జాతీయ ఉచిత టీకాల కార్యక్రమంపై అవగాహన కల్పించే గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి టీకాల కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కిసాన్ మేళా సందర్భంగా వ్యవసాయం, కృషి విజ్ఞాన కేంద్రం, పశుసంవర్ధక రంగాలకు సంబంధించిన వివిధ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి సమగ్రంగా పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పద్ధతులు, నాణ్యమైన విత్తనాల వినియోగం, పంటల నిర్వహణ విధానాలు, వ్యవసాయ యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలు, నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా రైతులతో ప్రత్యక్షంగా ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలు వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని రైతులు శాస్త్రీయ ఆధునిక పద్ధతులను అనుసరించడం అత్యవసరమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులను రైతులు స్వీకరించి, ఆధునిక విధానాల ద్వారా ఖర్చులను తగ్గిస్తూ దిగుబడులను పెంచుకోవచ్చని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రవేత్తల సలహాలు, ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట మార్పిడి విధానాలను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు పంటల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సంప్రదాయ వ్యవసాయంతో పాటు వాణిజ్య పంటల సాగు, మిశ్రమ పంటల విధానం, పశుసంవర్ధక రంగాన్ని అనుసంధానం చేసుకోవడం ద్వారా రైతుల ఆదాయం పెంపొందించుకోవచ్చని వివరించారు. ప్రజా పాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కిసాన్ మేళా నిర్వహించబడిందని, రైతులకు ఒకే వేదికపై ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ మేళా ద్వారా రైతులు కొత్త పద్ధతులను నేర్చుకుని వాటిని తమ పొలాల్లో అమలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్, మత్స్య శాఖ అధికారి ఇంతియాజ్ ఖాన్, త్రీ ఇంక్లైన్ సర్పంచ్ ఈసం ప్రవల్లిక, కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ భరత్, ఆత్మ చైర్మన్లు వీరభద్ర రావు, బుచ్చిబాబు, బోడా మంగీలాల్, శాస్త్రవేత్తలు, తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోపనపల్లిలో నీటి దోపిడి దందా

## బోర్లు ఎండిపోవడంతో గ్రామంలో తాగునీటి కోసం విలవిల!

శేరిలింగంపల్లి మార్చి 23,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి మండలం పరిధిలోని గోపనపల్లి గ్రామంలో భూగర్భ జలాల అక్రమ వినియోగం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ట్యాంకర్ల ద్వారా భారీ స్థాయిలో నీటి తరలింపులు కొనసాగుతుండటంతో గ్రామంలో తీవ్రమైన తాగునీటి సంక్షోభం నెలకొంది.ంగ్రామస్థుల వివరాల ప్రకారం, ఏళ్ల తరబడి కొందరు వ్యక్తులు అనుమతి లేకుండా పెద్దఎత్తున బోర్లు త్రవ్వించి, వాటి ద్వారా తీసిన నీటిని ట్యాంకర్లలో నింపి వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారు. ఈ అక్రమ కార్యకలాపాల ప్రభావంతో భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోయాయి. ఒకప్పుడు తక్కువ లోతులోనే లభించిన నీరు ఇప్పుడు 1200 నుంచి 2000 అడుగుల లోతులో కూడా అందని పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామ ప్రజలు రోజువారీ అవసరాలకే నీరు దొరకక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు మార్లు గ్రామస్థులు ట్యాంకర్లను అడ్డుకుని నిరసనలు వ్యక్తం చేసినప్పటికీ, అధికారులు తీసుకున్న చర్యలు తాత్కాలికంగానే నిలిచిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం (23-03-2026) గోపనపల్లి గ్రామస్థులు శేరిలింగంపల్లి ఎమ్మార్వో మహిపాల్ రెడ్డిని కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అక్రమ నీటి తరలింపును తక్షణమే అరికట్టాలని, భూగర్భ జలాలను రక్షించేలా శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎమ్మార్వో మహిపాల్ రెడ్డి, సమస్యపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు రాజు నాయక్, మూలగిరి శ్రీనివాస్,



సురేందర్, శివకుమార్, వేణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామస్థుల డిమాండ్ స్పష్టం**

అక్రమ బోర్ల మూసివేత ట్యాంకర్ల నియంత్రణ భూగర్భ జలాల సంరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలి!..

# కోటగిరిలో అనుమతి లేని రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-బాన్స్ వాడ బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ శశాంక్ డిమాండ్.**

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 23.

కోటగిరి మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు వేముల నవీన్ ఆధ్వర్యంలో బాన్సువాడ భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కోనేరు శశాంక్ బిజెపి నాయకులతో కలిసి తహసీల్దార్ ఆర్ ఐ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోనేరు శశాంక్ మాట్లాడుతూ....కోటగిరి నుండి ఎత్తోండ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన నిర్మించే రైస్ మిల్లు పై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన తహసిల్దార్ కార్యాలయం వద్ద బిజెపి నాయకులతో కలసి ధర్నా చేపట్టారు. అనుమతి లేని రైస్ మిల్లులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో రైస్ మిల్ యజమానులు అనుమతి లేకుండా రైస్ మిల్ లను నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతి లేని మిల్లులను ఉన్నతాధికారులు సర్వే చేపట్టి రైస్ మిల్లులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.



ప్రధాన రహదారి పక్కన రైస్ మిల్లులు ఉండడంతో ప్రయాణికులకు వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వినతి పత్రంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి రుద్రూర్ మండలాల బిజెపి అధ్యక్షులు నవీన్ హరి జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్ సీనియర్ నాయకులు మోహన్ రావు నాగేల్లి శ్రీనివాస్ వడ్ల శ్యామ్ మామిడి శ్రీను గుంజరి జగదీష్ సాయిలు విలాస్ ఓమన్న పటేల్ బోనిగే శ్యామ్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవుల పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం





**-సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం.**
**-ఎస్ కే యం పిలుపు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 23

సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర ఎస్ కె యం ఆధ్వర్యంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో షాహిద్ భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విత్తన బిల్లును విద్యుత్ సవరణ బిల్లును అలాగే అమెరికన్ సామ్రాజ్యవాదులతో భారత పాలకవర్గం అంట కాగుతూ లొంగిపోతూ వారితో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తు రైతాంగం ప్రతిఘటించాలని ఎస్ కె యం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కందగట్ల సురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీను అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ కన్వీనర్ కెచ్చెల రంగారెడ్డి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ,చంద్రం ఏ ఐ యు కె ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆమర్లపూడి రాము ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు ఉప్పరబోయిన రాంమ్మూర్తి తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సలిగంటి శ్రీను పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా దేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ మరణించి 95 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో నిజమైన స్వాతంత్ర్యం లేదన్నారు. భగత్ సింగ్ లాంటి పోరాట చైతన్యం కలిగిన యువతరం ఈ దేశానికి అవసరం అన్నారు.

దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న తప్పుడు చట్టాల మూలంగా దేశ సంపద మొత్తం కార్పోరేట్ శక్తుల చేతిలోకి వెళ్లిందన్నారు. దేశ వనరులను, దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారులకు గంప గుత్తగా అప్పగించే దళారీ ప్రభుత్వాలను యువతరం ప్రశ్నించాలన్నారు. ఒకపక్క సామ్రాజ్యవాదం, మరొక పక్క పెట్టుబడిదారీ విధానం వారి మధ్య జరుగుతున్న ఆధిపత్యం మూలంగా మూడో ప్రపంచ యుద్ధానికి పరిస్థితులు దారితీస్తున్నాయన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించాల్సిన భారత ప్రభుత్వం అమెరికాకు తొత్తుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో చమురు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతూ ప్రజల జీవనం స్తంభించే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మరో పక్క రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతుందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలను చేసి అమలు జరపడంలో విఫలం అవుతున్నారన్నారు. దేశంలో స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం మరో స్వాతంత్ర్య ఉద్యమానికి యువత సిద్ధం కావాలన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాడి దేశ భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం ఇచ్చిన పిలుపులో భాగంగా మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి జిల్లా కేంద్రంలో నిర్వహించుకుంటున్నామని. బ్రిటిష్ ముష్కరులు 200 సంవత్సరాలు భారతదేశాన్ని ఆక్రమించి తన సామ్రాజ్యాన్ని నెలకొల్పడం పై దేశభక్తిని చాటుతూ సామ్రాజ్య వాద పెత్తనంపై తిరుగులేని రాజీలేని పోరాటాన్ని ఎత్తి పడుతూ ఉరికోయ్యలు చెరసాలను ముద్దాడుతూ ఉరికాంబమెక్కిన భగత్ సింగ్ కు మరణం లేదని,తను ప్రజల హృదయాలలో ఎప్పటికీ సదా చిరస్మరణీయుడిగా వెలుగొందుతాడని అన్నారు. ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. పశ్చిమాసియ,మధ్య ప్రాచ్యం లో ఈ యుద్ధం వల్ల తీవ్రస్థాయిలో ప్రాణనష్టము, ఆస్తుల విధ్వంసం కొనసాగుతున్నాయి. వీటి ఫలితంగా భారతదేశం లో తీవ్రమైన ఆయిల్ సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. వంట గ్యాస్ ధరలు, డీజిల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇప్పటికే దేశంలోని అనేక నగరాలు పట్టణాల్లో గ్యాస్ కోసం భారీ క్యూలు ఏర్పడుతున్నాయన్నారు. అమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాల నుంచి బయటకు రావాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఈసంశెట్టి పూర్ణచంద్రావు కే,హనుమంతరావు నిమ్మల రాంబాబు, వాంకుడోత్ కోభల్ శెట్టి వినోద కోట బాలకృష్ణ ముద్దా బిక్షం బుర్ర వెంకన్న భానోత్ ధర్మా ఎస్కే ఉమర్ హర్జ కుంజా కృష్ణ సుగుణ వెంకట్ చావ శ్రీను కుల్సోత్ శంకర్ అప్పారావు రంజిత్ బాలు గిరి ఈసం నరసింహారావు విజయ్ రఘు నజూర్ చింతా రమేష్ కల్లూరి కిషోర్ ఈసం శంకర్ కల్లయ్య పెద్ద బోయిన సతీష్ వాగబోయిన రాంబాబు బొమ్మెర్ల సమ్మయ్య గుగులోతు రాంచందర్ వల్లోజ్ రమేష్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గడువు కంటే ముందే బొగ్గు డిస్పాచ్ లక్ష్యాన్ని ఛేదించిన ఏరియా



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 23

కొత్తగూడెం ఏరియా లో ఆర్‌సిహెచ్‌పి ద్వారా జరిగిన బొగ్గు రవాణా నిర్దేశించిన 49.50 లక్ష టన్నుల డిస్పాచ్ లక్ష్యాన్ని, తేదీ. 22.03.2026 నాటికి మొత్తం 50.15 లక్ష టన్నుల బొగ్గు డిస్పాచ్ చేసి, నిర్దేశించిన గడువుకంటే (అనగా తేదీ. 31.03.2026) ముందుగానే లక్ష్యాన్ని సాధించింది. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఎం. షాలెం రాజు మాట్లాడుతూ ఈ ఘనత సాధనలో కీలక పాత్ర పోషించిన అధికారులకు, ఉద్యోగులకు హృదయపూర్వక అభినందనలు తెలిపి వారి ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా సమిష్టి కృషితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీఎం తో పాటు ఏరియా ఇంజనీర్ కే.ఎస్.ఎన్. రాజు , ఎస్.ఇ (ఈ అండ్ ఎం) అజ్మీరా శ్రీనివాస్ ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఘట్టయ్య ఇతర సంబధిత అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్




జహీరాబాద్ ప్రతినిధి మార్చ్ 23(తెలంగాణ పత్రిక )

జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల్ చింతల్గట్ ఎక్స్ రోడ్ పరిధిలో టిప్పు సుల్తాన్ సోషల్ సర్వీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ గారు మాట్లాడుతూ ప్రజలు ప్రయాణికులు ఎండాకాలం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం టిప్పు సుల్తాన్ సోషల్ సర్వీస్ అసోసియేషన్ అభినందించారు ఈ కార్యక్రమంలో కోహిర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ హన్నాన్ జావిద్ ఎంపీటీసీ హాఫీజ్ సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ముజఫర్ కౌన్సిలర్ అహ్మద్ ఇమ్రాన్ జలీల్ వసీం మలంగ్ తదితరులు ఉన్నారు

# అడ్డంకులను ఛేదించిన బీజేపీ అసెంబ్లీ ముట్టడి

## శేరిలింగంపల్లి నేతల సాహస యాత్ర విజయవంతం

శేరిలింగంపల్లి , మార్చి 23,(తెలంగాణ పత్రిక)





బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు పిలుపు మేరకు నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉత్కంఠభరితంగా సాగింది. పోలీసులు విధించిన కఠిన ఆంక్షలు, అడ్డంకులను ఎదుర్కొంటూనే బీజేపీ నాయకులు తమ లక్ష్యాన్ని సాధించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ నాయకత్వంలో భారీగా తరలివచ్చిన కార్యకర్తలను, పోలీసులు అడ్డుకున్నప్పటికీ ధైర్యంగా ముందుకు సాగి అసెంబ్లీ వరకు చేరుకున్నారు. అనంతరం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్త్, మదీనగూడ డివిజన్ నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.


**నాయకుల సందేశం**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం ఆగదని, ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు..

## మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించండి:

# 'ప్రజావాణి' లో కలెక్టర్‌కు వినతి పత్రం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఆవుల లక్ష్మణ్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నిర్వాసితుల పునరావాసం, పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం చెల్లింపులు మరియు పునరావాస కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనలో జరుగుతున్న జాప్యంపై ఆయన వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ.. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యలను త్వరలోనే పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై అనిల్ కుమార్

**-లింగన్నపేట హరిహర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో**




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట బస్టాండ్ ఆవరణలో హరిహర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రంను స్థానిక ఎస్సై అనిల్ కుమార్ ప్రారంభించారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హరిహర ఆటో యూనియన్ వారికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఇలాంటి అరుదైన కార్యక్రమాలు చేపట్టాలని వారు సూచించారు ప్రజలకు వేసవికాలంలో దప్పికతో ఇబ్బందులు పడవద్దని చల్లని సురక్షిత తాగునీరు ప్రతి ఏటా బస్టాండ్ ఆవరణలో 18 సంవత్సరాల నుండి చలివేంద్రం పెట్టి జల ప్రసాదం అందించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లం ఉప సర్పంచ్ నర్సింలు వార్డు సభ్యులు మాజీ ఉపసర్పంచ్ దుబాసిరాజు హరిహర ఆటో యూనియన్ అధ్యక్షులు సత్యనారాయణ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బాపూరావు కోశాధికారి రాజు కాంగ్రెస్ నాయకులు గంగి స్వామి జోగు సురేష్ వార్డు సభ్యులు వేణుగోపాల్ నాయకులు చారి పాపారావు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష ప్రశాంతం

**-పదవ తరగతి ఆంగ్ల పరీక్షకు (99.9%) మంది విద్యార్థులు హాజరు**

**-జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద**



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి23 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో పదవ తరగతి మూడో రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పదో తరగతి ఆంగ్ల భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (7484) మంది హాజరు కావాల్సి ఉండగా, (7478) మంది హాజరు కాగా,(6) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 99.9 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి167 అర్జీల రాక





**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి.. ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు.మొత్తం 167 అర్జీల రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు.రెవెన్యూ శాఖకు 62, గృహ నిర్మాణ శాఖకు 28, డీఆర్డీఓకు -- 19, జిల్లా పంచాయతీ కార్యాలయం 9, ఉపాధి కల్పన అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్సీ కార్యాలయానికి 5 చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు 4, జిల్లా విద్యాధికారి, జిల్లా వైద్యాధికారి, జిల్లా సంక్షేమ శాఖ, నీటి పారుదల శాఖ, సెస్ ఎండీకి 3 చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ, మైనింగ్ శాఖ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయం, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు 2 చొప్పున, మత్స్య శాఖ అధికారి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి, ఈడీఎం, ఈఈ ఆర్ అండ్ బీ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సబ్ రిజిస్టర్ సిరిసిల్లకు ఒకటి చొప్పున వచ్చాయి. వాటిని సంబంధిత కార్యాలయాలకు పంపించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అన్యాయం

**-ఆరు గ్యారెంటీల అబద్దాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్**

**-మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి**

**-బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 23




రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లకు రైతులకు ఎక్కడ కూడా బడ్జెట్ కేటాయింపులో న్యాయం జరగలేదన్నారు... అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకివచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చని ప్రభుత్వనికి రానున్న రోజులలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు ప్రజలకోసం ప్రభుత్వం పని చేయాలనీ సూచించారు 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఏఒక్క హామీని నెరవేర్చాలని అన్నారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను మా నాయకుడు కెసిఆర్ ప్రవేశపెట్టి కేవలం 10 సంవత్సరాలలో 3 లక్షల కోట్లు అప్పు చేస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం 30 నెలల కాలంలో దాదాపుగా 4 లక్షల కోట్లు అప్పు చేయడం సిగ్గు చేటు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చేరాలా వెంకటస్వామి గౌడ్ మాజీ సర్పంచ్ శివయ్య వార్డ్ సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు చిలుక ప్రశాంత్ పిట్ల శ్రీమతి ఎగదండీ స్వామి గ్యార దేవరాజు ఎగదండీఅర్జున్ మైనార్టీ మండల అధ్యక్షులు వహీద్ సీనియర్ నాయకులు పాపగారి శ్రీనివాస్ గౌడ్ నాగరపు దేవేందర్,కలకుంట్ల బలకిషన్ రావు, పిట్ల బాబు,అనందం, దండవేనీ మీనయ్య, ఇరబోయిన శ్రీనివాస్, బర్కుటం తిరుపతి,కొత్తపల్లి శ్రీనివాస్, బోజన్న గారి రాజనర్సు, కుశిగుంపుల కిషన్, యూవనాయకులు ఇరబోయిన సంజీవు, ఎగదండీ రవి, ఇరిగి సందీప్, దోసల శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 23 ( తెలంగాణ పత్రిక )






అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన ఏ. శ్యామల సర్వే నెంబర్ 12/ఆ/2, 47ఆ/5 లో తన భర్తకు భూమి ఉండేదని, తన భర్త మరణించినందున ఆ భూమి తన పేరు మీద విరాసత్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి, తహసిల్దార్ ఎలిగేడు కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి మండలం పెద్ద కలువల గ్రామానికి చెందిన నారసాని వెంకటేష్ గ్రామంలో తనకు మీసేవ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సంబంధిత రెవెన్యూ అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన తిరుపతి తమ గ్రామంలో అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేశారని, ప్రభుత్వ ఉద్యోగులు 8 ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నవారికి రేషన్ కార్డు రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు





**-ప్రజావాణిమొత్తం75 దరఖాస్తులు**

**-కలెక్టర్ ప్రతి మాసింగ్**

మెదక్ జిల్లాప్రతినిధి(తెలంగాణ పత్రిక) 23 మార్చి


సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 75 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జనగణన చేయాలి

**-శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**
**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక

జనగణన - 2027 ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 లో భాగంగా సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ పోర్టల్, మొబైల్ యాప్, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో హౌస్ లిస్టింగ్, బ్లాక్స్ డిజిటల్ విధానంలో సిద్ధం చేయడం, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం తదితర అంశాలపై పై చార్జ్ సహాయకులు, సాంకేతిక సహాయకులకు శిక్షణ కార్యక్రమం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో సోమవారం ప్రారంభించారు. కలెక్టర్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగప డుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. శిక్షణలో జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, గణాంక అధికారి సంపత్, డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, శిరీష, తదితరులు పాల్గొన్నారు.






# శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలతో పోటెత్తిన భక్తజనం

భిక్కనూరు మార్చి 23 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం “దక్షిణ కాశీగా” విరాజిల్లుతున్న భిక్కనూరులోని శ్రీ సిద్ధరామేశ్వర స్వామి స్వయంభులింగ మహాక్షేత్రంలో కృత్తికా నక్షత్రంతో కూడిన పంచమి కావడంతో వివిధ ప్రాంతాల నుంచి దేవాలయానికి తరలివచ్చిన భక్తులు తమ మొక్కులను చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి అనుగ్రహానికి పాత్రులు అయ్యారని ఆలయ అనువంశ అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ తెలియజేశారు. ఆలయ ముఖమండపంలో ముఖ్యంగా భక్తులు ఫల పంచామృతములు శుద్ధ గంగాజలములతో స్వామివారికి ప్రత్యేక అభిషేక, పూజలు నిర్వహించుకున్నారు. అలాగే వాహన పూజలు, అన్నప్రాసనలు, దేవుడి కళ్యాణం, మొదలైన కార్యక్రమాలు జరిగాయి. ఉదయం నుంచి దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. ప్రతి సోమవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో కూడా భక్తులు విశేషంగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమాలలో అర్చకులు కొడకండ్ల సిద్ధగిరి శర్మ, న్యాలకంటి రాజేశ్వర శర్మ , ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.శ్రీధర్, పున:నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ అందె దయాకర్ రెడ్డి, సభ్యులు చీకోటి ప్రభాకర్ గుప్త, నీల అంజయ్య దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**-ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి**
**-సిసిఎంఎస్ ను సంబంధిత శాఖ అధికారులు వినియోగించాలి**
**-ప్రభుత్వ కార్యాలయాల్లో పనికి రాని పాత సామాగ్రి తొలగించాలి**
**-పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై రిపోర్ట్ అందించాలి**
**-క్రిటికల్ కేర్ సెంటర్, నంది మేడారం సి.హెచ్.సి ప్రారంభానికి చర్యలు**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 23 ( తెలంగాణ పత్రిక )

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాఫ్ కదలికల పై జిల్లా అధికారులు పక్కా నిఘా ఉంచాలని , కార్యాలయ విధులకు సకాలంలో హాజరు కావాలని, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన పక్షంలో దానికి సంబంధించిన వివరాలతో కూడిన రికార్డు మెయింటెన్ చేయాలన్నారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా చేపట్టిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం ఆశించిన పురోగతి సాధించ లేదని అన్నారు. ప్రతి కార్యాలయం సంబంధించి పెండింగ్ ఫైల్స్ డిస్పోజల్, వివరాలతో కూడిన రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్రతి కార్యాలయంలో పాత కంప్యూటర్, సామాగ్రి పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. కోర్టు కేసుల మానిటరింగ్ కోసం ఏర్పాటు చేసిన సి.సి.ఎం.ఎస్. సిస్టం ను అధికారులు వినియోగించాలని, సి.సి.ఎం.ఎస్ లో ప్రతి శాఖ తమ పరిధిలో పెండింగ్ ఉన్న కోర్టు కేసులను నమోదు చేయడంతో పాటు, సంబంధిత కేసులలో జరిగే పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో విద్యా సంస్థలను తనిఖీ చేస్తూ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రతి శాఖ ఫీల్డ్ లెవెల్ ఇన్స్ పెక్షన్ చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గా నియమితులయ్యారని, ప్రోటోకాల్ ప్రకారం ఎంపీ ఎమ్మెల్యేల కంటే ప్రభుత్వ విప్ ముందు ఉంటారని, అభివృద్ధి పనులకు సంబంధించి శిలా ఫలకాలు ఏర్పాటు చేసే సమయంలో ఒక్కసారి రెవెన్యూ అధికారులతో ప్రోటోకాల్ ఫైనల్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతి అధికారికి సూచించారు. త్రాగునీటి సరఫరా మెరుగ్గా అందించేందుకు గ్రామాల్లో ఉన్న నీటి సరఫరా పథకాలు మరమ్మత్తు ప్రాధాన్యత ప్రకారం చేపట్టాలన్నారు. గ్రామాలలో చేపడుతున్న త్రాగునీటి సరఫరా పనులకు సంబంధించి ప్రచారం సరిగ్గా ఉండాలని, ఓ.హెచ్.ఎస్.ఆర్ నిర్మాణం చేపడితే స్థానిక ఎమ్మెల్యే లేదా ప్రజా ప్రతినిధులు ఆహ్వానించి శంకుస్థాపన చేయాలన్నారు. 263 గ్రామ పంచాయతీలకు శాస్త్ర వేత్తలతో కూడిన 10 బృందాలు పర్యటించి పంట మార్పిడి విధానం, ఆధునిక సాగు పద్ధతులు, యూరియా వాడకం తగ్గింపు వంటి పలు అంశాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్.బి.ఎస్.కే బృందాల ద్వారా మార్చి నెలాఖరు నాటికి గురుకుల విద్యార్థులు వైద్య పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రత్యేక వైద్య నిపుణులతో క్యాంప్ ఏర్పాటు చేసే సమయంలో ముందస్తుగానే ప్రచారం నిర్వహించే ప్రజలు ఆ క్యాంపు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా వైద్యశాఖ పరిధిలో ఏప్రిల్ 6 నుంచి 11 వరకు చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా రామగుండం క్రిటికల్ కేర్ సెంటర్, నంది మేడారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సారెస్పీ పరిధిలో రైతులకు ఆఖరి తడి నీరు చివరి ఆయకట్టు వరకు అందేలా చూడాలని అన్నారు. విద్యాశాఖ పరిధిలో సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో నిర్వహించే 99 రోజుల కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వివిధ పథకాల లబ్ధి వివరాలు గ్రామ సభ్యులలో చర్చ జరగాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే సమన్వయంతో పెద్ద ఎత్తున గృహ ప్రవేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నగర ప్రాంతంలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ముగ్గు పోసే పనులు కూడా ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బోధన్ పట్టణంలో సివిల్ అధికారులు హోటల్ పై దాడి చేసి సిలిండర్ల పట్టివేత

తెలంగాణపత్రిక బోధన్ మండలం.మార్చి 23..

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఈరోజు సోమవారం ఉదయం 9. గంటలకు సివిల్ సప్లై అధికారులు మరియు రెవిన్యూ పోలీస్ అధికారులు బోధన్ పట్టణంలో హోటల్లపై దాడి చేయడం జరిగింది. దాడి చేసే క్రమంలో గాయత్రి టిఫిన్ సెంటర్లో ఒక డొమెస్టిక్ సిలిండర్ను మరియు అమృత తుల్య హోటల్లో ఒక సిలిండర్ను డి.టీ.హనుమాన్లు సార్ వారి బృందంతో పట్టుకోవడం జరిగింది. బోధన్ టౌన్ ఆర్ ఐ నాగేశ్వరరావు అహమ్మద్ సుజన్ పోలీస్ సిబ్బంది తో కలిసి పట్టుకోవడం అలాగే వారిపై కేసు నమోదు చేశారు. కమర్షియల్ సిలిండర్లు వాడకుండా డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్న యజమానులపై సివిల్ సప్లై అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేసి పట్టుకోవడం జరుగుతుంది





# గంభీరావుపేటలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్




గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిజెపి నాయకులను సోమవారం తెల్లవారుజామున ముందస్తు అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈరోజు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగింది అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా గంభీరావుపేట మండల బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సిగ్గు చేటు అని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 6గ్యారెంటీలను అమలు చేయాలి లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఈ ఉద్యమాన్ని ఉదృతం చేస్తుందని తెలిపారు ముందస్తు అరెస్ట్ అయిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు ఏలేందర్ జిల్లా అధికార ప్రతినిధి గడ్డమీది ప్రసాద్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు గంట అశోక్ నాయకులు పత్తి స్వామి దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ దుర్గేష్ యాదవ్ బీజేవైఎం ఉపాధ్యక్షులు పెద్దూరి పర్శగౌడ్ తదితరులు ఉన్నారు

# జల్లాపల్లి పారంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ ఆధ్వర్యంలో.**



పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 23.

పోతంగల్ మండలంలోని జల్లాపల్లి పారంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి డైమండ్ వారి ఆధ్వర్యంలో బోధన్ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆస్పత్రికి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కంటి వైద్యుడు అజయ్ 98 మంది పేషెంట్లకు చూడగా వారిలో 21 మంది మోతిబిందు ఉన్నట్లుగా గుర్తించారు వారిని బోధన్ రాకస్పేట్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆస్పత్రి నందు ఉచితంగా ఆపరేషన్ చేయబడునని లైన్స్ క్లబ్ ఆఫ్ డైమండ్ సభ్యులు తేల రవికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దస్తగిరి ఉపసర్పంచ్ గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ లైన్స్ క్లబ్ ఆఫ్ డైమైండ్ కప్ప సంతోష్ కోయకూర శ్రీకాంత్ క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు పటేల్ గ్రామ నాయకులు రాజు జైరామ్ దేవుసింగ్ తదితరులు పాల్గొన్నారు

# నీలోజిపల్లిలో వీధి సూచిక బోర్డుల ఏర్పాటు
# సర్పంచ్ అనుముల భాస్కర్ ప్రత్యేక చొరవ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక




రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, నీలోజిపల్లి గ్రామంలో అభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ప్రత్యేక చొరవతో గ్రామంలోని వీధులకు సూచిక బోర్డుల ఏర్పాటు కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. గత కొన్నేళ్లుగా గ్రామస్తులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గ్రామంలోని 22 ప్రధాన రోడ్లకు సంబంధించి మొత్తం 44 వీధి సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనుముల భాస్కర్ మాట్లాడుతూ”గ్రామంలోని వీధులన్నీ ఒకేలా ఉండటం వల్ల కొత్తగా వచ్చే వ్యక్తులు, ప్రభుత్వ అధికారులు చిరునామాలను గుర్తించడంలో ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు ఈ సూచిక బోర్డులతో ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. నీలోజిపల్లిని జిల్లాలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. రాబోయే రోజుల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం” అని ధీమా వ్యక్తం చేశారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. “ఇప్పటివరకు మా వీధులను గుర్తించడం కష్టంగా ఉండేది, ఇప్పుడు బోర్డుల వల్ల ఎవరైనా సులభంగా తమ గమ్యాన్ని చేరుకోగలుగుతున్నారు. ఇది చాలా ఉపయోగకరమైన పని” అని స్థానికులు కొనియాడారు.

## రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు తీవ్ర అన్యాయం

**- టిఆర్పి జిల్లా అధ్యక్షులు గైని సాయి మోహన్**



ముధోల్:23మార్చ్(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పి) జిల్లా అధ్యక్షులు గైని సాయి మోహన్ అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు తీన్మార్ మల్లన్న పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలోని నయాబాది చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీ జనాభా కు 6 శాతం మాత్రమే బడ్జెట్ కేటాయించడం పై విమర్శించారు. జనాభాను బట్టి నిధులు కేటాయించకుండా బీసీలకు పూర్తిగా అన్యాయం జరిగిందన్నారు. బీసీల జనాభా నిష్పత్తి మేరకు బడ్జెట్ లో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం నిర్ణయాన్ని పున: సమీక్షించుకావాలన్నారు. బీసీలకు న్యాయం చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జే.శంకర్,రాజన్న,భోజన్న తో పాటు తదితరులున్నారు

## బోధన్ పట్టణంలో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న బోధన్ ఎసిపి.శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. మార్చి 23..



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన బోధన్ ఎసిపి శ్రీనివాస్ వంశీ హై స్కూల్ సెంటర్ ను ఏసీపీ శ్రీనివాస్ తో పాటు టౌన్ ఎస్ఎస్ఓ వెంకట్ నారాయణ ఎస్ఎస్సి స్కోడ్ చార్లెస్ తో పాటు బోధన్ లో 10. ఎస్ఎస్సి కేంద్రాలను తనిఖీ చేసి అనంతరం బోధన్ రూరల్ లో మూడు పరీక్ష కేంద్రాలను కూడా తనిఖీ చేయడం జరిగిందిద

## బీజేపీ నాయకులు ముందస్తు అరెస్టు




పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 23 ( తెలంగాణ పత్రిక )

కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేసిందని బీజేపీ నాయకులు ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ రాష్ట్ర కమిటీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చింది. ముట్టడికి సిద్ధమవుతున్న బీజేపీ నాయకులను పోలీసులు ఉదయం ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడే వరకు బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బీజేపీ నాయకులు తరలి వెళ్లకుండా పోలీసులతో ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీజేపీ తీవ్రంగా ఖండించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా లోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాల బీజేపీ నాయకులను ఛలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు తంగడ రాజేశ్వరరావు పెద్దపల్లి మున్సిపాలిటీ శాఖ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ పోలసాని సంపత్ రావు వల్లే తిరుపతి వెల్లంపల్లి శ్రీనివాసరావు శివం సతీష్ దూలం సతీష్ ను ముందస్తు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ప్రజల బతుకులను ఆగం చేస్తూ భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి అరాచక కమీషన్ల పాలనను ప్రజలకు తెలియచేసేందుకు రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చారు. అయితేఈ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమం విజయవంతం అవుతుందనే భయంతో అధికార పార్టీ అర్ధరాత్రి బీజేపీ నాయకుల ఇంటి వద్ద పోలీసులు కూర్చుని అక్రమ అరెస్టులు పాల్పడితే భారతీయ జనతా పార్టీ భయపడదే లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కులేదన్నారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ఉంటే ఈ రోజు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని బీజేపీ చేపట్టేది కాదు కదా.రాబోవు రోజులో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం ఆగదని హెచ్చరించారు.

# రబీ ధాన్యం కొనుగోలుకు పక్కా కార్యాచరణ సిద్ధం

**-సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల తో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**-4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక**

**-సకాలంలో రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ సమర్పించాలి**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 23 ( తెలంగాణ పత్రిక )

రబీ సీజన్ లో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో రివ్యూ నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రబీ సీజన్ లో పెద్దపెల్లి జిల్లా నందు లక్షా 77 వేల ఎకరాలలో వరి పంట సాగు జరుగుతుందని,వీటిలో 12 వేల ఎకరాలలో సన్న రకం ధాన్యం రైతులు సాగు చేస్తున్నారని పేర్కొన్నారు. 4.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని, ఏప్రిల్ 15 నుంచి ప్రారంభించి మే నెలాఖరు నాటికి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం రవాణా నిమిత్తం అవసరమైన మేర వాహనాలు సిద్ధం చేయాలని, తేమ శాతం వచ్చిన తరువాత 24 గంటల వ్యవధిలో ధాన్యం కొనుగోలు పూర్తి చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. గతంలో 20 వేల మెట్రిక్ టన్నుల కంటే అధిక ధాన్యం వచ్చిన కొనుగోలు కేంద్రాల వద్ద అదనపు సెంటర్ ఏర్పాటు అవకాశాలను పరిశీలించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలన్నారు. తేమ శాతం యంత్రాలు, ప్యాడీ క్లీనర్, వెయింగ్ యంత్రాలు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని , యంత్రాలలో ఉన్న మరమ్మత్తులను వెంటనే సరి చేయాలని అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు కోసం 1.1 కోట్ల గన్ని సంచులు అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.మిల్లర్ల నుంచి 30 లక్షల గన్ని సంచులు సేకరణ చేయాలని అన్నారు. రాష్ట్రం నుంచి కొత్త గన్ని సంచుల స్టాక్ సకాలంలో జిల్లాకు చేరుకునేలా సమన్వయం చేసుకోవాలని అన్నారు. గన్ని సంచుల ఇబ్బంది జిల్లాలో రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.మన దగ్గర లక్ష మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం స్టోర్ చేసుకునేందుకు స్పెస్ ఉందని, మరో 2



లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం స్టోర్ చేసుకునేందుకు స్పెస్ గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, ఎటువంటి ఒత్తిడులకు గురి కావద్దని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ లను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకు గ్యారంటీ అందిస్తే సంబంధిత మిల్లులకు ముందస్తుగా ధాన్యం కేటాయింపు చేస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి







**-గిరివాణికి ఫిర్యాదుల వెల్లువ.**

**-జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి:

గిరిజనుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహించిన గిరివాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం లో స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 130, ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు ప్రధానంగా తమ గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, కొత్త బోర్వెల్ల ఏర్పాటు, వ్యవసాయ భూముల్లో బోర్ వెల్స్ ఏర్పాటు వంటి పలు అంశాలపై తమ అర్జీలను సమర్పించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. భూ సమస్యలు ఎల్టిఆర్ కేసుల పురోగతి అభ్యంతరాలపై ప్రజల నుండి ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని వాటిని సమగ్రంగా పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా భూ వివాదాల పరిష్కారం కోసం ఎస్డిసి కోర్టును వారానికి నాలుగు రోజులు మంగళ, బుధ, గురు, శుక్రవారాలు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఏర్పాటు చేయడం జరుతుందని తెలిపారు. ప్రజలు కోరిన మౌలిక సదుపాయాల కల్పన కోసం ఉపాధి హామీ పథకం నిధులు, ఇతర నిధులను ఉపయోగిస్తూ ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐటిడిఎ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఏ పి ఓ వసంత రావు, ఆర్డీఓ వెంకటేష్, ఎస్ డి సి ప్రతాప్, డి డి జనార్ధన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ఐటిడిఏ ఎస్ ఓ, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాలెం చెరువు గేటు మూసివేతతో పంటలు ఎండిపోతున్నాయి

**-రైతుల ఆవేదన, అధికారులకు విజ్ఞప్తి**

వెంకటాపురం తెలంగాణ పత్రిక మార్చ్ 23.

వెంకటాపురం మండలంలోని పాలెం చెరువు కింద సాగు చేస్తున్న రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. చెరువుకు సంబంధించిన తూమును (గేటు) మూసివేయడంతో సాగునీరు పూర్తిగా నిలిచిపోయి, సుమారు 400 వందల ఎకరాల వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. చేతికి వచ్చే సమయానికి పంటలు వాడిపోతుండటంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. రైతుల ప్రకారం, ప్రస్తుతం పంటలకు కనీసం ఇంక రెండు తడులు అత్యవసరం. కానీ ముందస్తు ప్రణాళిక లేకుండానే చెరువు తూమును మూసివేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపిస్తున్నారు. నీరు అందకపోవడంతో పంటలు రోజురోజుకు ఎండిపోతుండటంతో రైతుల గుండెలు కలచివేస్తున్నాయని తెలిపారు. పాలెం చెరువు నుంచి నువ్వు ఊరు చెరువుకు నీరు చేరే వ్యవస్థ ఉండగా, చెరువు మరమ్మతుల పేరుతో గేటు మూసివేయడంతో నువ్వు ఊరు చెరువుకు నీటి ప్రవాహం పూర్తిగా ఆగిపోయింది. ఆ చెరువు కింద ఉన్న సుమారు 400 ఎకరాల సాగు భూములు ఇప్పుడు నీరులేక విలవిలలాడుతున్నాయి.



పంటలు కోతకు వచ్చే దశలో ఉండగా ఈ పరిస్థితి రావడం రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తోంది. "ఒక్కసారి పాలెం చెరువు గేటును ఎత్తి నువ్వు ఊరు చెరువును నింపితే మా పంటలు కాపాడబడతాయి" అని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. కళ్లముందే పంటలు ఎండిపోతుంటే ఏమి చేయాలో అర్థం కాక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక అటుగా వెళ్తున్న పత్రిక ప్రతినిధిని సంప్రదించి తమ బాధను తెలియజేసినట్లు రైతులు తెలిపారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ



చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాలెం చెరువు గేటును తాత్కాలికంగా ఎత్తి నువ్వు ఊరు చెరువుకు నీరు విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు. లేకపోతే భారీ నష్టం తప్పదని, రైతుల జీవనోపాధి సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై నువ్వు ఊరు గ్రామపంచాయతీకి చెందిన రైతులు సర్వేశ్వరరావు, మహేష్ మరియు ఉప సర్పంచ్ గణేష్ తదితరులు ప్రభుత్వాన్ని, అధికారులను తక్షణ చర్యలకు పిలుపునిస్తున్నారు. రైతుల సమస్యను మానవతా దృక్పథంతో పరిగణించి వెంటనే పరిష్కారం చూపాలని వారు ఆశిస్తున్నారు.

# ప్రజానేత కీ"శే" పులకుర్తి తిరుమల్ రెడ్డి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన

**-మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్,**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)



వైస్ చైర్మన్ మాల నర్సింహులు, ప్రజాప్రతినిధులు , అభిమానులు అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో జోల్లబ్బాయి కీర్తి షాపింగ్ మాల్ ఎదుట ఏర్పాటు చేసిన ప్రజా నేత, రాజకీయ గురువు కీర్తిశేషులు పులకుర్తి తిరుమల్ రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన ఆయన శిష్యులు, అభిమానులు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, వేమారెడ్డి,నాగర్ దొడ్డి వెంకట రాములు,ఉండే కారి మల్లయ్య, భద్రయ్య, నాగన్న గౌడ్, జొల్లబ్బాయి, ప్రతాపరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మధు మాస్టర్, బి ఆర్ ఎస్ వి జిల్లా కో- ఆర్డినేటర్ కురవపల్లయ్య, దేవర జయన్న, తూపత్రాల బుడ్డన్న, యోబు, అంజి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూమా రాజకీయ గురువు కీర్తిశేషులు పులకుర్తి తిరుమల్ రెడ్డి భౌతికంగా మన మధ్య



లేకపోయినా నేర్పిన విలువలు, ప్రజా సేవ నిరంతరం మా వెంటనే ఉంటాయని, ఆయన లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిది, ఆయన ఆశయాలను లక్ష్యాలను తూచ తప్పకుండా పాటిస్తూ ప్రజల కోసం పనిచేస్తామని,ఆయన ఆశయాలే మాకు ఆదర్శవంతమని ,మా గురువు గారి ఆశయాలను పాటించి ముందుకు తీసుకెళ్తామని వారు అన్నారు...

# డంపింగ్ యార్డ్‌తో ఇబ్బందులు... తక్షణ తొలగింపునకు కాలనీ వాసుల డిమాండ్

జగిత్యాల, మార్చి 23, (తెలంగాణ పత్రిక):

జగిత్యాల ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ (నూకపెల్లి )కాలనీవాసులు ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరమ్మ డబుల్ బెడ్‌రూం అర్బన్ కాలనీ (నూకపల్లి) సమీపంలో ఉన్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ వల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ భారీగా చెత్తను పడేయడం, తరచుగా దానిని కాల్చడం వల్ల విషపూరిత పొగ, దుర్వాసన కాలనీ అంతటా వ్యాపిస్తున్నాయి. దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు, దగ్గు, అలర్జీలతో బాధపడుతున్నారు. కొందరు ఆసుపత్రుల్లో చేరాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు తెలిపారు. దీనికి సంబంధించిన వైద్య ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ





ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికే అనేకసార్లు విజ్ఞప్తులు చేసి విసుగొచ్చిన కాలనీ వాసులు, ఈ పరిస్థితుల్లో అక్కడ నివసించడం సురక్షితం కాదని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించకపోతే తాము అక్కడ ఉండలేమని, లేకపోతే తమను సురక్షిత ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ప్రస్తుతం కొనసాగుతున్న చెత్త కాల్చే చర్యలను తక్షణమే నిలిపివేసి, ఇప్పటికే ఉన్న మంటలను ఆర్పివేసి పొగ వ్యాప్తిని అరికట్టాలని కోరుతున్నారు. లేకపోతే, ఆందోళనలు, నిరసనలు మరియు చట్టపరమైన చర్యలు చేపట్టడం తప్ప మరో మార్గం ఉండదని కాలనీ వాసులు హెచ్చరించారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

-కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశా నిర్దేశం లేని బడ్జెట్‌ను ఎండగట్టిన బిఆర్ఎస్ పార్టీ నేతలు.

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 23:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ అని ఇది ప్రజలను మోసం చేసే వంచన బడ్జెట్ అని మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ రోజు స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ మరియు రైతు విభాగాల నేతలు పాల్గొని, బడ్జెట్ లో జరిగిన అన్యాయాన్ని ఎండగట్టారు. విభాగాల వారీగా నేతల విమర్శలు రైతు విభాగం రైతు భరోసా కింద 15వేల రూపాయలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, ఈబడ్జెట్‌లో ఆ ఊసే ఎత్తకపోవడం సిగ్గుచేటు. రుణమాఫీకి అరకొర నిధులు కేటాయించి రైతుల నోట్లో మట్టి కొట్టారు. కేసీఆర్ హయాంలో రైతన్నకు లభించిన గౌరవం నేడు కరువైందనీ మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. బీసీ విభాగం: బీసీలకు కార్పొరేషన్ల ద్వారా ఇచ్చే రుణాలకు మొండిచేయి చూపారు. కుల వృత్తులను ప్రోత్సహించే పథకాలకు నిధుల కోత విధించడం బీసీ వర్గాల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న వివక్షకు నిదర్శనం అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి అన్నారు. ఎస్సిఎస్టీ విభాగాలు: దళిత బంధు పథకాన్ని అటకెక్కించి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించడం దారుణం. గిరిజన




తండాల అభివృద్ధికి కేటాయింపులు నామమాత్రంగానే ఉన్నాయి అని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్ అన్నారు. మైనారిటీ విభాగం మైనారిటీల సంక్షేమం కోసం కేటాయించిన నిధులు కేవలం కాగితాలకే పరిమితం అయ్యేలా ఉన్నాయి. గతంలో ఉన్న విద్యా, ఉపాధి పథకాలను ఈ ప్రభుత్వం నీరుగారుస్తోంది అని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి.మగ్దుం పాషా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి.ఇలియాస్ ఖాన్, మైనారిటీ నేతలు ఎండి.మాజీద్, ఎండి.షోయబ్ అన్నారు."ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, బడ్జెట్ లో వాటికి నిధులు చూపకుండా ప్రజలను మభ్యపెడుతోంది. ఇది అభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ కాదు, తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టి, సంక్షేమాన్ని తుంగలో తొక్కే బడ్జెట్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యడవెల్లి శ్రీనివాస రెడ్డి, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, పేరాల కృపాకర్ రావు, చౌగాని బిక్షం గౌడ్, అమరావతి సైదులు, చిర్ర మల్లయ్య యాదవ్, కొత్త మరేడ్డి, ప్రసాద్, ఆయిల వెంకన్న, ఖాజా మొయినుద్దీన్, ధనావత్ శంకర్ నాయక్, మాలవత్ రవీందర్ నాయక్, రాబర్ట్, లావూరి సుధాకర్, అలీం, భూక్యా రాంబాబు, అసిం,షేక్ రఫీ,షేక్ మస్తాన్, టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి






-భగత్ సింగ్ బలిదానం నేటికీ స్పూర్తిదాయకం

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 23:(తెలంగాణ పత్రిక):-

ఈ పేరు వినగానే ప్రతి భారతీయులు లో దేశభక్తి ఉప్పొంగుతుంది దేశ స్వతంత్ర సముపర్జనలో భగత్ సింగ్ సహకారాన్ని ఎవ్వరూ మరువలేరు మార్చి 23 భారతీయ యువతకు ఆదర్శప్రాయుడు ధైర్య సాహసాలకు ప్రత్యేకగా నిలిచిన భగత్ సింగ్ వర్ధంతి ఆయన సహచరులు రాజ్ గురు సుకుదేవ్ లు ఈముగ్గురు స్వతంత్ర సమరయోధులు దేశం కోసం సంతోషంగా తన తమ ప్రాణాలను అర్పించారు. మార్చి 23 భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు అమరులైన రోజు. మన దేశాన్ని, రాజ్యాంగాన్ని కలిసికట్టుగా కదలాలని ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. సోమవారం నాడు స్థానిక ఎఫ్ సి ఐ గోడౌన్స్ వద్ద జరిగిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో తమ చివరి శ్వాస వరకు స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడిన భగత్ సింగ్ జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శం కావాలని అన్నారు. భగత్ సింగ్ పుట్టినప్పటి నుంచి స్వతంత్ర భావజాలం ఉన్న వ్యక్తి తన తండ్రి స్వతంత్ర ఆలోచన లు ఆయన రక్తంలోనే ఉన్నాయని అన్నారు. ఆయనతో పాటు పనిచేసిన రాజ్ గురు సుఖదేవులు కూడా అదే భావాలు కలిగి స్వాతంత్రం కావాలని పోరాటం చేసిన వీరులని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గౌతమ్ రెడ్డి, రామ్మూర్తి, రవి నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రీడా పోటీలు

-విజేతలకు బహుమతులు ప్రధానం
-క్రీడలలో గెలుపు ఓటమి సహజం
-జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు..




కరీంనగర్ /వీణవంక ప్రతినిధి, మార్చి 23 ( తెలంగాణ పత్రిక).

తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామం లో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ,మై భారత్ స్పోర్ట్స్ క్లబ్- పర్లపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడాపోటీలు(కబడ్డీ,వాలీబాల్,చెస్,క్యారమ్, షాట్ పుట్ )ముగిసాయి. ఈ సందర్భంగా విజేతలకు,జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు,సర్పంచ్ సూరం స్వప్న- మహేందర్ రెడ్డి గొట్టిముక్కల సంపత్ రెడ్డి బహుమతులు అందజేశారు.వాలీబాల్ ప్రథమ బహుమతి పర్లపల్లి,ద్వితీయ బహుమతి కోదురుపాక కబడ్డీ మొదటి బహుమతి పర్లపల్లి,ద్వితీయ బహుమతి మొలంగూర్ షాట్ పుట్ మొదటి బహుమతి అవినాష్ (చెంజర్ల),రన్నింగ్ మొదటి బహుమతి అఖిల్ (నల్గొండ),చెస్ మొదటి బహుమతి వంశీ (కేశపట్నం) సాధించారు.ఈ కార్యక్రమంలో మై భారత్ సభ్యులు కర్రె నాని, దూలం సురేష్ క్రీడాకారులు రంజిత్ గ్రామస్తులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# అరెస్టులతో భయపెట్టలేరు పోరాటం ఆగదు

--బీజేపీ రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్

పెద్దపల్లి,ప్రతినిధి మార్చి 23 ( తెలంగాణ పత్రిక )




రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించనున్న చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి హాజరవ్వడానికి సిద్ధమవుతున్న బీజేపీ రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ ని ముందస్తుగా ఉదయం నాలుగు గంటలకు పోలీసులు అరెస్ట్ చేయడం తీవ్రంగా ఖండనీయమని ఘాటుగా విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ఆ హక్కులను అణగదొక్కేందుకు ప్రభుత్వం ఇలాంటి అక్రమ చర్యలకు దిగడం దారుణమన్నారు. ప్రజల సమస్యలపై పోరాడుతున్న నాయకులను ముందుగానే నిర్బంధించడం ద్వారా ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సదయ్య గౌడ్ మండిపడ్డారు. అయితే ఇలాంటి అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపలేరని, రైతులు, నిరుద్యోగులు, మహిళల సమస్యలపై పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు

# యువ సంఘాల బలోపేతమే మై భారత్ లక్ష్యం

-జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట్ రాంబాబు..

వీణవంక ప్రతినిధి, మార్చి 23( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గ్రామీణ యువతను ఏకం చేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా మై భారత్ కరీంనగర్ వారి మల్లారెడ్డిపల్లి యువ చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలోయువ మండల్ వికాస్ అభియాన్ కార్యక్రమాన్ని 6 రోజులలో 50 గ్రామాలలో నిర్వహించారు. డిస్టిక్ యూత్ ఆఫీసర్ వెంకట్ రాంబాబు మాట్లాడుతూ... గ్రామీణ స్థాయిలో ఉన్న యువజన సంఘాలను బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. ఇప్పటివరకు యువజన సంఘాలు లేని ప్రాంతాలలో నూతన సంఘాలను ఏర్పాటు చేసి వారిని మై భరత్ కరీంనగర్ జిల్లా విభాగాలకు అనుసంధానం చేయునట్లు పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో మై భారత్ నిర్వహించే ప్రతిష్టాత్మక కార్యక్రమంలో గ్రామీణ యువత చురుగ్గా పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ కర్రె నాని యాదవ్, సమ్మయ్య, రాజయ్య, బిక్షపతి, రవి,స్వామి, శ్రీనివాస్, గణేష్, కుమార్, హరీష్, ప్రశాంత్, అభిలాష్ అఖిల్, కళ్యాణ్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

**-బాన్స్ వాడ బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ కోనేరు శశాంక్.**

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 23.



కోటగిరి మండల కేంద్రానికి చెందిన గొంటి సాయవ్వ (65) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందడంతో ఆమె కుటుంబ ఆర్థిక పరిస్థితిని మండల బిజెపి అధ్యక్షులు వేముల నవీన్ బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు, ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో అంత్యక్రియలకు కోనేరు శశాంక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతక్రియలకు 5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎన్నారై కోనేరు శశాంక్ వారి కుటుంబీకులను కలిసి ఆర్థిక సహాయాన్ని మృతురాలి భర్త రాములుకు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు వేముల నవీన్ తో పాటు కార్యకర్తలు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో.. బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్, నాయకులు మామిడి శ్రీనివాస్, స్థానిక నాయకులు కన్నం శ్రీనివాస్, హస్కుల రవి తదితరులు ఉన్నారు.

## వీణవంక మండల గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ





వీణవంక ప్రతినిధి,మార్చి 23( తెలంగాణ పత్రిక).

నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం సోమవారం వీణవంక మండల ఎంపీడీవో కార్యాలయంలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం 23-03-2026 నుంచి 28-03-2026 వరకు ఏర్పాటు చేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో 13 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు టిఓటి లు శ్రీనివాస్ రెడ్డి, సురేష్, రాజు,కృష్ణ లు గ్రామాలలో పారిశుద్ధము వీధి దీపాలు త్రాగునీటి సరఫరా పచ్చదనం, గ్రామ పరిపాలనలో వార్డు సభ్యుల విధులు బాధ్యతల గురించి వివరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వీణవంక ఎంపీడీవో కత్తి శ్రీధర్ గౌడ్, ఎంపీఓ రావుల సురేందర్ కుమార్, గ్రామాల పంచాయతీ వార్డు మెంబర్ తదితరులు పాల్గొన్నారు.ద

## భవన నిర్మాణ (సుతారి) సంఘం నూతన అధ్యక్షులుగా గుడికాడి కుమార్ ఎన్నిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 23



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని భవన నిర్మాణ (సుతారి) తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షులుగా గుడికాడి కుమార్ ఉపాధ్యక్షులుగా సిరిపురం శంకర్ ప్రధాన కార్యదర్శి గంధ్యడపు మల్లేశం సంయుక్త కార్యదర్శి బెజవాడ మాలకొండయ్య కోశాధికారిగా మేకార్తి ఆనందం తోపాటు కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కుమార్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం పాటుపడతానని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల కోసం ఇచ్చే పథకాలను అందరికీ అందేలా చూస్తానని తనకు తన తోటి సభ్యులు సహాయ సహకారాలు అందించాలని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి నూతన కార్యవర్గం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు


## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతి

ముధోల్23మార్చ్(తెలంగాణ పత్రిక)




మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ముధోల్ తహసిల్దార్ శ్రీలతకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేస్తే రైతులకు మద్దతు ధర లభిస్తుందన్నారు. రైతులు దళారులకు పంటల ను అమ్మి మోసపోతున్నారన్నారు.వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. దీంతో సానుకూలంగా తహసిల్దార్ స్పందించి త్వరలో ఏర్పాటు చేస్తామని హామీని ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో జంబుల సాయి ప్రసాద్, బి.సాయన్న, పి.గంగారెడ్డి,బోజా రెడ్డి,రాజు, భువనేష్, మురళి,సుదర్శన్, మోహన్ పాల్గొన్నారు

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి





**-సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తి భగత్ సింగ్**

మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 23:(తెలంగాణ పత్రిక):-

సిఐటియు ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర పోరాట కాలంలో కీలకపాత్ర పోషించినటువంటి ఉన్నత పోరాటయోధుడు ఉరితాడుని సైతం ముద్దాడిన మహావీరుడు అతను ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించరు అని. ఆయన ఆశయ సాధనలో ప్రస్తుత యువత కార్మిక వర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు. దానితోపాటు ప్రస్తుతం కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని కోరినారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఖమ్మం పాటి పరశు రాములు, విశాఖ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్, కొండల్, శ్రీను, శ్రీ బాలాజీ వేర్వాసింగ్ అమలు యూనియన్ అధ్యక్ష కార్యవర్గం కలగోని బాలయ్య, మార్త జానయ్య, వజ్జ నాగరాజు, మార్త చిరంజీవి, నరేష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, పిల్లి రవి యాదవ్...**

వీణవంక ప్రతినిధి, మార్చి 23( తెలంగాణ పత్రిక).



స్వాతంత్ర సమరయోధులు విప్లవ వీర కిశోరాలు కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు ,సుఖదేవ్ ల యొక్క చరిత్రను పార్టీ పుస్తకాల్లో పార్టీ అంశాలుగా చేర్చాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం వీణవంక మండలం చల్లూరు గ్రామంలో 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 23 సంవత్సరాల నూనూగు మీసాల వయసులో దేశ స్వతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించాలని ఉరి కంబాన్ని ముద్దాడిన విప్లవ వీరులు భగత్ సింగ్ రాజు గురు సుఖదేవులు వారి పోరాట స్ఫూర్తితో దేశంలో సంపూర్ణ స్వాతంత్రం కావాలని కోట్లాదిమంది ప్రజానీకం బ్రిటిష్ ప్రభుత్వం పై తిరుగుబాటు చేసి స్వాతంత్రాన్ని సంపాదించుకున్నారు. ప్రాణత్యాగం చేసి సాధించిన స్వాతంత్రాన్ని నేటి పాలకులు దేశాన్ని అమెరికా సామ్రాజ్యవాదుల చేతిలో కీలుబొమ్మలుగా మారుస్తున్నారు. ఈ సామ్రాజ్య విధానంలో వ్యతిరేకంగా దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన భగత్ సింగ్ స్ఫూర్తితో నిత్యం ప్రజా సమస్యల పైన అలుపెరుగని పోరాటాన్ని గ్రామస్థాయిలో కొనసాగించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సర్వభామత్వాన్ని అమరిక చేతిలో తాకట్టు పెడుతుంది. మన దేశం ఏం చేయాలో ట్రంప్ చెబితే అమలు చేసే దుర్మార్గ పరిస్థితిలోకి నెట్టు వేయబడుతుంది. ప్రజా సంపదను దోచి కార్పొరేట్ సంస్థలకి ధారధక్తం చేస్తున్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాల పైన యువత భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న స్వాతంత్రాన్ని హక్కులను పరిరక్షించేందుకు కంకణబద్ధులు కావడమే మనం భగత్ సింగ్ రాజుగురు , సుఖదేవ్,లకు అందిస్తున్న నిజమైన నివాళి అని అన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ.. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం భగత్ సింగ్ స్ఫూర్తితో నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, గుంపుల సంపత్, ఎండీ సమరుద్దిన్, సంపత్, పోచాలు, పొన్నాల సది, సమ్మయ్య, యోబ్, శ్రీనివాస్,మల్లారెడ్డి,గడ్డం కుమార్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 23 తెలంగాణ పత్రిక

ఈ నెల 28వ తేదీ జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. సీపీ ఓ ప్రకటన చేస్తూ

ఈ నెల 23-28, శనివారం రోజు వరకు జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో

- -క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,
- -సివిల్ తగాదా కేసులు,
- -ఆస్తి విభజన కేసులు,
- -కుటుంబపరమైన కేసులు,
- -వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,
- -బ్యాంకు రికవరీ,
- -విద్యుత్ చౌర్యం,
- -చెక్ బౌన్స్

మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా




బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవానికి కంచర్ల రవి గౌడ్ - మమత దంపతులకు ఆహ్వానం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక



శ్రీ భక్త ఆంజనేయ స్వామి శివ శివ పంచాయతన దేవస్థానం వారు నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య కళ్యాణ మహోత్సవ వేడుకకు టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ -- మమత దంపతులకు ఘనంగా ఆహ్వానం లభించింది. ఈ మేరకు దేవస్థానం ఫౌండేషన్ అధ్యక్షులు రామ్ రెడ్డి మరియు ఇతర కమిటీ సభ్యులు రవి గౌడ్ దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి, కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. లోక కల్యాణం కోసం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించనున్న ఈ దివ్య వేడుకకు విచ్చేసి, స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని వారు కోరారు.భక్తులందరి సమక్షంలో అత్యంత వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు దేవస్థానం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## వడదెబ్బతో ఎడ్ల కాపరి మృతి

పెద్దగూడూరు/కొత్తగూడ/ గంగారం:-మార్చి 23. (తెలంగాణ పత్రిక )



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని మట్టేవాడ గ్రామానికి చెందిన వట్టం పాపయ్య, తండ్రి సమ్మయ్య, 60 సంవత్సరాలు గల అతడు వారి యొక్క ఆవులను మేపడానికి వెళ్లి, ఆదివారం రోజున అందాద మధ్యాహ్నం 03.00 గంటల సమయంలో స్పృహ తప్పి పడిపోగా, అతని కుమారుడు వట్టం సుమన్ వెళ్లి చూడగా అప్పటికే సదరు వట్టం పాపయ్య వడదెబ్బ తగిలి మృతి చెందాడు. ఇట్టి మృతిపై మృతుడి కుమారుడు వట్టం సుమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

# చెత్త వేసే ప్రదేశాలను శుభ్రం చేయించి, ఫ్లెక్సీల ఏర్పాటు





తెలంగాణ పత్రిక/దమ్మపేట(మార్చి 23)

దమ్మపేట మండల కేంద్రంలో చెత్త వేసే ప్రదేశాలను గుర్తించి జేసీబీ సహాయంతో శుభ్రం చేయించి చెత్తను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డ్ కి తరలించారు, ఆ స్థలాల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించే విధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేసే ప్రక్రియ సోమవారం దమ్మపేట పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత కుమార్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. చెత్త వేసే ప్రదేశాలలో చుట్టూ ప్రక్కల నివాసం ఉండే ప్రజలను పిలిపించి పరిసరాల పరిశుభ్రత వివరించి, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వెయ్యకుండా బాధ్యత వహించి దమ్మపేట గ్రామ పంచాయతీకి సహకరించాలి అని తెలియజేశారు. రోడ్లు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకూడదని హెచ్చరిస్తూ, "ఇక్కడ చెత్త వేయరాదు" అనే ఫ్లెక్సీలలో వ్రాయించి ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం వలన దుర్గంధం, వ్యాధులు వ్యాపిస్తాయి అని రూ.500/- వరకు చెత్త వేసే వారికి జరిమానా అని వివరంగా తెలియజేసి, చెత్త వేసే ప్రదేశాల స్థల యజమానులకు ఎత్తుపాటి లింక్డ్ మెష్ ఏర్పాటు చేయాలి అని, ప్రజల్లో అవగాహన పెరిగి, రోడ్ల పై వేసే చెత్తను వెయ్యకుండా పంచాయతీ ట్రాక్టర్లలో వేసే విధంగా అవగాహన కల్గించే కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం బంజారా కాలనీ చెరువు కట్టకు వెళ్ళే మార్గంలో డ్రైనేజ్ లను పూడిక తీసే పనులను పరిశీలించారు. తదనంతరం బంజారా కాలనీ లో మంచినీటి సరఫరా చేసే పైపుల డ్యామేజ్ ను గుర్తించి పైపుకు ప్యాచీ వేసే స్థలమును పరిశీలించారు. శిథిలాస్థితిలో ఉన్న ఇండ్ల పరిసరాలను శుభ్రం చేయించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూపా రాంబాబు, బత్తుల సాయి, దాసరోజు సరిత రామారావు, బద్దె వెంకటలీల, పసుమర్తి కుసుమాంబ, గ్రామస్తులు ధర్మాసోతు నరేష్, పగడాల గోపి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు


తెలంగాణ పత్రిక మార్చి 23



ప్రజావాణికి ప్రతి వారం పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని పరిష్కరించకుండా అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా ఐడిఓసీ సమావేశపు మందిరంలో అదనపు కలెక్టర్లు, ఆర్డీవో తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖలకు సంబంధించి ప్రజల నుంచి మొత్తం 56 అర్జీలు వచ్చాయన్నారు. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించకుండా పెండింగ్ లో ఎందుకు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణికి సంబంధించి 435 దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందన్నారు. దరఖాస్తుదారులు అవసరమైన సందర్భాల్లో తమ అర్జీలకు సంబంధించిన రికార్డులు, ఇతర పత్రాలు తీసుకురాకుండా వస్తే ఆ సమస్యకు పరిష్కారం లభించదని పేర్కొన్నారు. ఆయా మండలాల్లోనూ వివిధ శాఖలకు సంబంధించి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అపరిష్కృతంగా ఉన్నాయని, ముఖ్యంగా రెవిన్యూ శాఖలో భూ సంబంధ సమస్యలపై వచ్చిన వందలాది అర్జీలను పరిష్కరించాల్సి ఉందన్నారు. ప్రతి బుధవారం ఆయా శాఖల జిల్లా అధికారులు తమ కింది స్థాయి అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించి పెండింగ్ లో ఉన్న అర్జీలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి అధికారులు సైతం తమ పరిధిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించి వచ్చిన అర్జీలను పరిష్కరిస్తే చిన్న చిన్న సమస్యలకే ప్రజలు కలెక్టరేట్ వరకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రభుత్వ అధికారులు సమయపాలన పాటించాలని, ప్రతి కార్యాలయం వద్ద బయోమెట్రిక్ యంత్రాల ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా పలు రంగాల్లో వెనుకబడిందని, జిల్లా పరిపాలన యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తేనే మన జిల్లా ఆయా రంగాల్లో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, వసతి గృహాలు, ఆసుపత్రులను తమ పరిధిలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తరచు సందర్శిస్తూ అక్కడి పనితీరు మెరుగుపడేందుకు సహకరించాలన్నారు. ఈ అధికారులు ప్రతి శుక్రవారం విద్యార్థులతోపాటు గురుకుల విద్యాలయాల్లో భోజనం చేయాలని, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేయాలని ఆదేశించారు. ప్రతి బుధవారం 11:00 గంటలకు పంచాయతీ కార్యదర్శులు వారి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో శ్రీశ్రీ సత్యమాంబ జాతర రైతు సంబరాలు ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)

చిన్న తాండ్రపాడు సర్పంచ్ మహేశ్వరిసుధాకర్ గౌడ్ ఆహ్వానం మేరకు రైతు సంబరాల ఉత్సవాలో బండ పోటీలను ప్రారంభించిన రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి మరియు మాజీ సింగిల్ విండో చైర్మన్ సంకాపురం రాముడు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చిన్న హనుమంతు ,మాజీ సర్పంచ్ భద్రయ్య, కౌన్సిలర్ ఎస్ మద్దిలేటి, మాజీ ఎంపిటిసి బింగిదొడ్డి రాముడు, రఘు గౌడ్, కేకే మల్లేష్, ఉప్పరి బసవరాజ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు...

# ముత్యంపేట రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

-బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

కామారెడ్డి, మార్చి 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముత్యంపేట్ రోడ్డు నిర్మాణంలో జాప్యం గురించి తహసీల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ 25 కోట్ల రూపాయలతో రోడ్డు భవనాలశాఖ ద్వారా నర్సన్నపల్లి, క్యాసంపల్లి, రాఘవపూర్, ముత్యంపేట్ మీదుగా దోమకొండ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయించారు. అట్టి పనిని ప్రారంభించి 3 సంవత్సరాలు గడిచిపోయింది. ఇందులో భాగంగా ముత్యంపేట్ నుండి దోమకొండ వరకు కంకర రోడ్డు వేసినారు.కంకరపై నీరు పట్టక కంకర లేచిపోయి రాక, పోకలకు ఇబ్బంది కలుగుతుప్రమాదకరంగా మారింది. ప్రయాణికులు కంకర ఉండటంతో వారి వాహనాలు అదుపు తప్పి క్రింద పడిపోతున్నారు. కావున ఇట్టి పనిని రోడ్డు భవనాల శాఖ చొరవ తీసుకొని తక్షణమే పనులు పునఃప్రారంభించి బిటి రోడ్డు పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాము.



ఇట్టి కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదాడలో భాజపా నేతల ముందస్తు అరెస్ట్

కోదాడ, మార్చి 23 తెలంగాణ పత్రిక :



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు పిలుపునిచ్చిన నేపథ్యంలో కోదాడ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో సోమవారం ఉదయం కోదాడ రూరల్ పోలీసులు ముందస్తు చర్యగా బిజెపి నాయకులను అరెస్టు చేశారు. బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మల్లె బోయిన వెంకటేష్ బాబు, కోదాడ మండల అధ్యక్షుడు గాదరి పుల్లారావు, సీనియర్ నాయకులు ఎరగాని రాధాకృష్ణ, మండల ఉపాధ్యక్షుడు భూమా శ్రీనివాస్ లను పోలీసులు అదుపులో తీసుకున్నారు.

## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా అమరవీరులకు నివాళి -- దమ్మపేటలో సిఐటియు కార్యక్రమం



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 23

నాటి బ్రిటిష్ వాళ్ళ ను తరిమికొట్టడం లో తమ ప్రాణాలను తృణప్రాయంగా ఉరికంబాలు సైతం లెక్క చేయకుండ పోరాడిన అమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ అని సి ఐ టి యు మండల కన్వీనర్ మురహరి రఘు అన్నారు. సోమవారం భగత్ సింగ్ వర్దంతి సి ఐ టి యు కార్యలయంలో జరిగింది. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతు భగత్ సింగ్ ఆనాడు తెల్లవాడిని తరిమి కొట్టి నల్లవాడికి కట్టబెట్టటమే స్వాతంత్ర్య పోరాట ఉద్దేశ్యం కాదని అన్ని రకాల పీడనలకు అంతం పలకటమే భారత ప్రజానీకానికి నిజమైన స్వేచ్ఛ లబిస్తుందని తలిచారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో రామకృష్ణ, ఆదినారాయణ, యశోద, శ్రీను వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలనలో జగిత్యాల రెండో స్థానం

జగిత్యాల ప్రతినిధి మార్చి 23 (తెలంగాణ పత్రిక):ద



జగిత్యాల జిల్లా క్షయ వ్యాధి నిర్మూలనలో రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానాన్ని సాధించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. సుజాత తెలిపారు. సోమవారం జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్‌తో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగే వరల్డ్ టీబీ డే ఉత్సవాల్లో జిల్లాకు ఉత్తమ పురస్కారం లభించనుందని వెల్లడించారు. టీబీ నిర్మూలనలో వైద్య సిబ్బంది సమర్థవంతంగా పనిచేయడం వల్లే ఈ విజయమని పేర్కొంటూ వారిని అభినందించారు. డాక్టర్ ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాకు పురస్కారం రావడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన సిబ్బందిని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టీ. నరేంద్ర, ఎన్‌హెచ్‌ఎం డీపీవో రవీందర్, ఏఎంఓ సత్యనారాయణ, డిపిపిఎం హరీష్, హెల్త్ ఎడ్యుకేటర్ తరాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మాజీ వాడిలోశనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కామారెడ్డి, మార్చ్23(తెలంగాణ పత్రిక ):




కామారెడ్డి జిల్లాసదాశివనగర్ మండల పరిధిలోని పద్మాజీవాడి గ్రామంలో సోమవారం శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సహకార సంఘం ఇంచార్జీ భూమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం శనగ రైతుల కోసం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు.దళారుల బెడద లేకుండా రైతులు నేరుగా శనగలను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు.ప్రవేట్ మార్కెట్ ధరలో పోలిస్తే ధర ఎక్కువగా ఉండటం వల్ల రైతులు కొనుగోలు కేంద్రంలోని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ లక్ష్మణ్,మాజీ విండో చైర్మన్ గంగాధర్,మాజీ డైరెక్టర్లు, రైతులు ఉన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**-బిజెపి పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు చెల్పూరి వెంకన్న**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 23. (తెలంగాణ పత్రిక. )

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రామచంద్ర రావు ఆదేశాల మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ యావత్ ప్రజానీకాన్ని మోసం చేసి గద్దెనెక్కి ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా, మోసానికి గురి చేస్తున్న కాంగ్రెస్ రేవంత్ సర్కార్ మెడల్వంచే దిశగా, చలో అసెంబ్లీ ముట్టడికి సోమవారం అనగా 23/03/2026 పిలుపునిచ్చారు. దీని దృష్ట్యా ముందస్తుగా గూడూరు పోలీసులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు చెల్పూరి వెంకన్న, మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పడాల నాగరాజు, పదవ వార్డు మెంబర్ దేశ్ సురేష్, ఎనిమిదవ వార్డు వాంకుడోత్ శ్రీనివాస్, కోరే అనిల్ లను అరెస్టు చేశారు. తదానంతరం బిజెపి పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు చెల్పూరి వెంకన్న మాట్లాడుతూ.. లాటీలు, తూటాలు ఉద్యమాన్ని ఆపలేవని, భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధికార దిశగా పోరాటం చేస్తామని, ఎన్ని కేసులు అయినా ఎన్ని అరెస్టులైన ఈ ధర్మపోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలియచేశారు.

# అక్రమ అరెస్టులతో బీజేపీ ఉద్యమాలు ఆగవు

**- బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి**




ఆత్మకూరు: మార్చి 23, (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా బీజేపీ చేపట్టిన అసెంబ్లీ ముట్టడి పిలుపును అడ్డుకోవడం అప్రజాస్వామికమని బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షుడు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. అర్ధరాత్రి అక్రమంగా అరెస్టులు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో బీజేపీ ప్రజా ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షుడు బలవంతుల రాజు, ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి, మండల ఉపాధ్యక్షుడు పీసాల సాంబయ్యలను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిపారు.

# దాతృత్వం చాటుకున్న రెవెన్యూ అధికారులు



ఆత్మకూర్ :మార్చి 23, (తెలంగాణ పత్రిక):

శ్రీనగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న నిరుపేద అనాధ విద్యార్థులకు రెవెన్యూ అధికారులు దాతృత్వం చాటుకున్నారు. తల్లిదండ్రులు లేని నలుగురు విద్యార్థుల పరిస్థితిని పాఠశాల ఉపాధ్యాయులు బొల్లికొండ శ్రీనివాస్, ఎస్కే అఖిల్ పాషా స్థానిక రెవెన్యూ సిబ్బందికి తెలియజేయగా వారు వెంటనే స్పందించారు. ఉగాది పండుగను పురస్కరించుకుని సుమారు రూ.8 వేల విలువైన 15 జతల బట్టలను కొనుగోలు చేసి విద్యార్థులకు అందజేశారు. రెవెన్యూ అధికారుల ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లికొండ శ్రీనివాస్ విద్యార్థులకు బట్టలు పంపిణీ చేశారు. భవిష్యత్తులో విద్యార్థుల చదువుల కోసం మరింత ఆర్థిక సహాయం అందిస్తామని రెవెన్యూ అధికారులు హామీ ఇచ్చారు.

# నవోదయ పాఠశాలలో సీటు సాధించిన పూజకు ఘన సన్మానం

**-ఉమ్మడి మండలాల ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ ఆధ్వర్యంలో**

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 23.

కోటగిరి మండలంలోని దేవుని గుట్ట గ్రామానికి చెందిన వాడిత్య పూజ జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష రాయడం జరిగింది. ఈ ఫలితాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ వడిత్య నారాయణ కుమార్తె పూజకు జిల్లా స్థాయిలో 77వ.ర్యాంక్ సాదిచడంతో ఆ విద్యార్థికి కోటగిరి ఉమ్మడి మండలాల ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆమెకు పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూజ నవోదయ పాఠశాలలో సీటు సాధించడంతో వారి తల్లిదండ్రుల కృషి ఫలితంగా నేడు ఈ విద్యార్థిని జిల్లా స్థాయిలో 77వ.ర్యాంక్ సాధించడం పట్ల పూజకు అభినందనలు తెలిపారు.దేవుని గుట్ట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు ఆమె చదువు పట్ల శ్రద్ధ తీసుకొని ప్రవేట్ పాఠశాలలకు దీటుగా విద్యాభ్యాసాన్ని అందించటంతో ఆమె నవోదయ పాఠశాలలో సీటు సంపాదించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివించి ఉన్నతమైన స్థానాలను చేరుకోవాలని ఆయన ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో



దేవుని గుట్ట సర్పంచ్ కొర్ర రవి నాయక్ వార్డు మెంబర్ వడిత్య రామ్ కిషన్ ఉమ్మడి మండలాల ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధ్యక్షులు పోశెట్టి కార్యదర్శి దేవి సింగ్ పూజ తల్లిదండ్రులు నారాయణ లత సీతాబాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి







**-జిల్లా కలెక్టర్ అంకిత్.**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 23

ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించే విధంగా వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు, గృహ నిర్మాణ శాఖాధికారి రవీంద్రనాథ్‌లతో కలిసి కలెక్టర్ ప్రజల వినతిపత్రాలను స్వయంగా స్వీకరించారు. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించగా, వాటిని శ్రద్ధగా విన్న కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఎండార్స్ చేసి తక్షణ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై శాఖాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేపట్టి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్ లేకుండా నిర్ణీత గడువులో చర్యలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సమర్థవంతమైన పరిపాలన అందించడంలో అధికారులు కట్టుబడి ఉండాలని తెలిపారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని దరఖాస్తులు**

ఇల్లందు మండలం తిలక్‌నగర్ గ్రామపంచాయతీకి చెందిన ఎట్టి కౌసల్య గత 20 సంవత్సరాలుగా రొంపేడు గ్రామ పరిధిలోని సర్వే నెం. 588/15/2లో ఉన్న 5 ఎకరాలు 07 గుంటల వారసత్వ వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం ప్రకారం పాస్‌బుక్ కోసం రెండు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, తన పేరు రెవెన్యూ రికార్డులో నమోదు కాలేదని, ఎలాంటి ఉత్తర్వులు అందలేదని పేర్కొంటూ పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, తగు చర్యల కోసం ధరణి ఆపరేటర్‌కు ఎండార్స్ చేశారు. దుమ్ముగూడెం మండలం బండారుగూడెం గ్రామానికి చెందిన కాటిబోయిన సూర్యకుమారి తమ కుటుంబం నిరుపేదదని, తమ కుమార్తె ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించినప్పటికీ, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయడంలో అవగాహన లోపంతో అవకాశం కోల్పోయినట్లు తెలిపారు. తమ కుమార్తెకు సైనిక్ స్కూల్‌లో ప్రవేశం కల్పించాలని కోరగా, దరఖాస్తును పరిశీలించి తగు చర్యల కోసం సంబంధిత డి-సెక్షన్‌కు ఎండార్స్ చేశారు. ఇల్లందు మండలం రొంపేడు గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి (ఎం.ఏ., బి.ఎడ్) పూర్తి చేసినప్పటికీ ఉద్యోగం లభించలేదని, తగిన ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. గుండాల మండలం కాచనపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు రైతులు బోరు విద్యుత్ సౌకర్యం కల్పించాలని దరఖాస్తు చేయగా, దానిని పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఐటీడీఏ పీవోకు ఎండార్స్ చేశారు. మణుగూరు మండలం కొత్త మల్లేపల్లి గ్రామానికి చెందిన మామిడి నాగేశ్వరరావు సింగరేణి ఓపెన్‌కాస్ట్ సేకరణలో ఇల్లు కోల్పోయినట్లు తెలిపారు. ల్యాండ్ లూజర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఎస్.ఈ.ఎస్ నెంబర్ తప్పుగా నమోదైనట్లు పేర్కొంటూ దానిని సరిచేయాలని కోరారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్, తగు చర్యల కోసం భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.


# వెల్దుర్తి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు

వెల్దుర్తిమండల ప్రతినిధి, మార్చ్ 23 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల దేవాలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు సోమవారం 41 వ వార్షికోత్సవం సందర్భంగా మూలమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గణపతి హోమం పుణ్యవచనం అఖండ దీపారాధన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి, శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఓడిబియాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు అని ఆలయ పూజారి గిరీశ్వర శర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కుమిరిశెట్టి కృష్ణమూర్తి గుప్తా సురేష్ గుప్తా కొమిరిశెట్టి నరేందర్ గుప్తా శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో హోమం కళ్యాణము అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వాకులు జగ్గ అశోక్ గౌడ్. జగ్గ శ్రీనివాస్ గౌడ్ ,శేఖర్ గౌడ్, శాకారం శ్రీనివాస్ గౌడ్ కె.పి గణేష్ గుప్తా కె.పి ప్రభాకర్ గుప్తా, ఈ కార్యక్రమంలో















తహసిల్దార్ శ్రీనివాస్ చారి ఎస్సై రాజు ఆర్ ఐ నర్సింగ్ యాదవ్ మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి కొమిరిశెట్టి రమేష్ గుప్తా చిందింగి కిష్టయ్య హస్తాల్పూర్ పెంటారెడ్డి బోయిన్ రాములు మరియు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# యస్&పిసి సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతులు ప్రారంభం

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 23**

సోమవారం నుండి 29 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరుగు 41వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ & ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను యం. డి జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యస్&పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి యం.డి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్&పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరుగుతుందని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరుగుతుందని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్స్పెక్టర్, మరియు ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులను యం. డి జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యస్ & పి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి యం.డి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్&పి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరుగుతుందని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరుగుతుందని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్స్పెక్టర్, మరియు ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి లో 96 దరఖాస్తులు

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ,మార్చ్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)**



కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ సమస్యలపై వచ్చిన ఆయా శాఖలకు సంబంధించిన 96 అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి లో ఏ సి ఎల్ బి మధుమోహన్, సీఈఓ చందర్, ఆర్డీవో వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల శిక్షణ బహిష్కరణ

**ఇల్లంతకుంట, మార్చి 23 తెలంగాణ పత్రిక**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులను పలు గ్రామాల సభ్యులు బహిష్కరించారు. శిక్షణకు హాజరైన వారికి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రాగునీరు, పుస్తకాలు, పెన్నులు అందించకపోవడం, భోజన ఏర్పాట్లలో ఆలస్యం జరగడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 1 గంటకు భోజనం అందిస్తామని చెప్పి, 2 గంటల వరకు ఏర్పాటు చేయకపోవడం తప్పుపట్టారు. సర్పంచ్‌లతో సమానంగా వార్డు సభ్యులను చూడాలని, వివక్షత చూపవద్దని డిమాండ్ చేశారు. సమస్యపై ఎంపీడీవోను ప్రశ్నించగా సరైన సమాధానం రాలేదని తెలిపారు. దీంతో నిరసనగా శిక్షణ తరగతులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో కంసాల మల్లేశం, ఎలుక రామస్వామి, జేరిపోతుల పౌలు, సంతోష్ రెడ్డి, దుద్దేడ రాజు, అనిల్, తిరుపతి, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**పాపన్నపేట, ప్రతినిధి మార్చి 23:(తెలంగాణ పత్రిక)**



పాపన్నపేట మండలంలోని కుర్తివాడ గ్రామానికి చెందిన అంతగోని సాయిబాబా నిన్న (ఆదివారం) రాత్రి మృతి చెందగా నేడు (సోమవారం) గ్రామ బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మృతదేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ?.5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నే వెంకటేశం, కిష్టాగౌడ్, సిద్దిరామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్ కె. రాజయ్య, బాల్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ పోతాగౌడ్,మోహన్ రావు,వార్డ్ మెంబర్లు మీనా రాజు, మంగళి సాయవ్వ నర్సింలు,వడ్ల మధు, పుట్టి కిరణ్, సాతెలి నారాయణ, కాదురి నారాయణ, ముప్పారం గంగారం, కంది అభి, కాదూరి మోహన్, సంజీవులు టి స్ పి డి సి ల్ ఆర్కెల విల్సన్, చాకలి సంతు, రఫీయొద్దీన్, మన్నే దత్తు, బొబ్బిడి సంతు , స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన మొక్కల పెంపకంపై దృష్టి పెట్టాలి

**-అడిషనల్ పీడీ రమణ.**



**తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 23.**

నర్సరీల్లో నాణ్యమైన, మేలురకమైన మొక్కలను పెంచి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ) రమణ సూచించారు. సోమవారం ఆయన పినపాక మండలంలో పర్యటించి స్థానిక ఎంపీడీవో వెంకటేశ్వరరావుతో కలిసి పలు గ్రామ పంచాయతీల నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా భూపాలపట్నం, బోటిగూడెం, ఉప్పక, సీతంపేట గ్రామాల నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకం, సంరక్షణ, పంపిణీ విధానాలపై సమగ్రంగా పరిశీలించారు. నర్సరీల్లో మొక్కల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు అందించే మొక్కలు ఆరోగ్యవంతంగా, పర్యావరణానికి అనుకూలంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో పచ్చదనం పెంపొందించడంలో నర్సరీల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు నర్సరీలను సక్రమంగా నిర్వహించి, అవసరమైన మొక్కలను సమయానికి అందించాలని ఆదేశించారు. మొక్కల పెంపకంలో సాంకేతిక పద్ధతులు అనుసరించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వీరభద్ర స్వామి , భూపాలపట్నం సర్పంచ్ స్వప్న, ఉప్పాక సర్పంచ్ బాబురావు, బోటు గూడెం సర్పంచ్ బాపనమ్మ, సీతంపేట సర్పంచ్ శివశంకర్,సెక్రటరీలు అరుణ శ్రీ, చంద్రశేఖర్, అశోక్ కుమార్, జ్యోతి, బోటిగూడెం ఉపసర్పంచ్ కొమరం ధన లక్ష్మి,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతదేహానికి పోస్టుమార్టం



**కోటగిరి తెలంగాణ పత్రిక మార్చి 23.**

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రేణి మొగలవ్వ మృతదేహానికి డాక్టర్ పోస్టుమార్టం నిర్వహించారు. ఆమె ఫిబ్రవరి నెల 15 తేదిన గాయపడడంతో నిజామాబాద్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం ఆమెకు హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించగా ఆమె ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మార్చి నెల 21న రాత్రి 9:30 గంటలకు మరణించిందని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. మృతురాలి భర్త రేని సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్నామన్నారు. కోటగిరి ఎస్సై వెంట తహసిల్దార్ గంగాధర్ గ్రామ పరిపాలన అధికారి విట్టల్ తదితరులున్నారు.

## పగ ప్రతికారాలతో ఏమీ సాధించలేము

# రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే

**-ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి**

**నర్సంపేట మార్చి 23 తెలంగాణ పత్రిక**




రాజీమార్గమే రాజమార్గమని, పగ ప్రతికారాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరు గెలిచినట్లేనని, ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 28వ తేదీన జిల్లా నియోజకవర్గ న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని ,లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు.రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్, చిన్న చిన్న దొంగతనాల కేసులు ఇతర రాజీ పడదగు కేసుల్లో కక్షిదారులు రాజీపడాలని, రాజీ మార్గమే రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్ష్యలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృధా చేసుకోవద్దని, రాజీపడే వారు వివరాల కోసం పోలీస్ స్టేషన్, న్యాయ సేవా అధికార సంస్థ నందు సంప్రదించాలని ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి కోరారు.

# ఆప్టిట్యూడ్ రీజనింగ్ పైన ఫైనలియర్ విద్యార్థులకు శిక్షణ



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 23**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్ కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు అప్టిట్యూడ్ రీజనింగ్ పైన శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు టాస్క్అండ్ కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఫైనలియర్ విద్యార్థులందరూ కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని,అప్టిట్యూడ్ రీజనింగ్ అనేది ఐసెట్ కు మాత్రమే కాకుండా గ్రూప్1 గ్రూప్ 2 స్టాఫ్ సెలక్షన్ కమిషన్ బ్యాంకింగ్ వంటి ఎగ్జామ్స్ కి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు టాస్క్ కో ర్డినేటర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఈకార్యక్రమం తో విద్యార్థులు కోడింగ్ డీకోడింగ్ చేయడం, పజిల్స్ తొందరగా చేయడం, షార్ట్ కర్ట్స్ మెథడ్స్ ను ఉపయోగించి తొందరగా ప్రాబ్లం సాల్వ్ చేయడం నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా మ్యాజిక్ బస్సు నాంది ఫౌండేషన్ నుండి పి. సాగర్ బాబు విద్యార్థులకు ఆప్టిట్యూడ్ ఆప్టిట్యూడ్ రీజనింగ్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అంశాలపై వివరణలు ఇచ్చారు ఉదాహరణలతో అన్వేషించి చెప్పారు దాదాపు 50 నుంచి 60 మంది విద్యార్థులు పాల్గొని రిసోర్స్ పర్సన్ ద్వారా ఆప్టిట్యూడి రీసనింగ్ పైన డౌట్స్ ను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్,డాక్టర్ వై ఆంజనేయులు పాక ధర్మపురి, అడివిష్ణు, వాణి, మనోహర్ శ్రీనివాస్ , బిక్షమయ్య, సుచరణ్, కృష్ణ ప్రసాద్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

# “కోరికలు తీర్చే వజ్జపల్లి రాజేశ్వరుడు

**కామారెడ్డి, మార్చ్23(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



భక్తుల పాలిట కొంగు బంగారం, కోరిన కోరికలు తీర్చే స్వామిగా కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం వజ్జపల్లి రాజన్న స్వామి వెలుగొందుతున్నారు. శివనామస్మరణతో ఆ రాజేశుడిని పూజిస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. గ్రామ ఒడ్డున రాజేశుడు నిత్యం భక్తులతో పూజలను అందుకుంటున్నాడు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వేడుకలకు ముస్తాబైంది. వజ్జపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ వేడుకలను అత్యంత వైభవంగా గ్రామస్థులు నిర్వహించనున్నారు. విద్యుత్ దీపాల అలంకరణతో ఆలయం వెలిగిపోతున్నది.మూడు రోజులతోపాటు ఆలయ ఉత్సవాలు కొనసాగనున్నాయి. ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండే కాకుండా చుట్టుపక్క మండలాల నుంచి ఆలయానికి భక్తులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# నీటిని వృధా చేయకుండా చూడాలి

**-అన్నింటికంటే విలువైనది నీరు**
**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





కామారెడ్డి ,మార్చ్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిత్య అవసరాలలో నీరు ఒక భాగం నీటిని వృధా చేయకుండా అందరము పొదుపుగా వాడుకొని కాపాడుకోవాలని నీటిని వృధా కాకుండా భూమిలో ఇంకే విధంగా చూసి మళ్లీ మనకు రీఛార్జ్ అయ్యేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అన్నారు.కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, "నీటి ప్రతిజ్ఞ" చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతిజ్ఞ తీసుకున్న ప్రతి వ్యక్తి: నేడు నీటిని సంరక్షించేందుకు, పొదుపుగా వినియోగించేందుకు తాము అంకితం చేస్తారని నీటిని వృధా చేయకుండా ఒక్క బొట్టు కూడా వృధా చేయకుండా చూసేందుకు తన కుటుంబ సభ్యులు కూడా నీటిని వృధా చేయకుండా చూసేలా చేస్తారని నీటిని అత్యంత విలువైన వనరుగా భావిస్తూ, తెలివిగా వినియోగిస్తారని ప్రాంతీయ , జాతీయ స్థాయిలో ప్రపంచ నీటి దినోత్సవం ను పురస్కరించుకొని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నీటిని పరిరక్షించడం ఎంత ముఖ్యమో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరిని నీటి వినియోగంలో జాగ్రత్త పాటించాలని, భూమి , భవిష్యత్తు తరాల కోసం నీటిని రక్షించుకోవడం అవసరం అని సూచించారు. ఈ కార్యక్రమం లో మధుమోహన్, సీఈఓ చందర్, ఆర్డీవో వీణ, భూగర్భ జల శాఖ అధికారి సతీష్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# టీపీఎస్ ఏర్పాటుకు పరిశీలించిన కలెక్టర్



**-సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సందర్శన్న**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 23, తెలంగాణ పత్రిక

తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) ఏర్పాటుకు కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో స్కూల్, జూనియర్ కళాశాల కొనసాగుతుండగా, పరిశీలించి.. విద్యార్థుల సంఖ్య, ఎన్ని గదులు, ఎంత విస్తీర్ణంలో ఉందో ఆరా తీశారు. గ్రౌండ్, కంప్యూటర్ ల్యాబ్ కూడా పరిశీలించారు. పరిశీలనలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హున్సా లో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం



తెలంగాణ పత్రిక బోధన్ మార్చి 23 :

బోధన్ డివిజన్ సాలూర మండలంలోని హున్సా సహకార సంఘం వద్ద టీజీ మార్క్ఫెడ్, ఎన్సీసీఫ్ వారి ఆధ్వర్యంలో శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. సోమవారం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని బోధన్ ఏఎంసీ చైర్మన్ చీల శంకర్ చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభింపజేశారు. ఈ కార్యక్రమంలో హున్సా సర్పంచ్ మర్కల్ శివకుమార్, ఖాజాపూర్ సర్పంచ్ చింతం నాగయ్య, మందర్న సర్పంచ్ రావుబా సావిత్రి గంగాధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు బి.రవి, మండల నాయకులు చిద్రపు అశోక్, వినోద్ రావు, నరేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు. రైతులు తాము పండించిన పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకుని మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి 5875రూపాయల మద్దతు ధర పొందాలని సంఘ కార్యదర్శి హన్మంత్ రావు ఈ సందర్భంగా రైతులకు సూచించారు.

# "అడవులను కాపాడితేనే దేశం సుస్థిరంగా ఉంటుంది"

**– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,**
**జిల్లా ఎస్పీ రాజేష్చంద్ర**

కామారెడ్డి ,మార్చ్ 23, ( తెలంగాణ పత్రికౌ)

అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ అటవీ దినోత్సవం, పిచ్చుకల దినోత్సవం పురష్కరించుకుని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ముందుగా కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ కార్యాలయం నుండి డిగ్రీ కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, "మొక్కలు నాటడం ద్వారా పచ్చదనం పెంపొందించవచ్చని కళాశాలలో ఉన్న ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ప్రతి పుట్టినరోజున ఒక మొక్క నాటడం అలవాటు చేసుకోవాలి" అని సూచించారు. "అటవీ సంరక్షణే



దేశ సంరక్షణ" అనే నినాదంతో ప్రజల్లో అవగాహన పెంపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. పిచ్చుకల సంరక్షణపై కూడా దృష్టి సారించాలని, ఇంటి వద్ద నీటి గిన్నెలు ఉంచడం, చిన్న గూళ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, "ప్రాణవాయువు లేకుండా మానవ జీవనం సాధ్యం కాదు. అడవులు, చెట్లు మన జీవనాధారాలు. ప్రకృతిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది" అని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండాలని




పిలుపునిచ్చారు. అటవీ శాఖ అధికారిణి నిఖిత, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ప్రిన్సిపల్ తదితర అధికారులు పర్యావరణ పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు. పోలీస్, అటవీ శాఖ అధికారులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమావేశం లో సారధి కళాకారులు తమ గీతాలతో "చెట్టూ చెట్టమ్మను నేను... చెట్టును నేనురా... మనిషి మనుగడకు జీవం పోసే అమ్మ" వంటి నినాదాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అటవీ సంరక్షణ, పరిరక్షణ పోస్టర్ ను ఆవిష్కరించారు.

# బీడీ యాజమాన్యం సంఘం కు బిఎల్ టీయూ, డిమాండ్ నోటీసు అందజేత

**-బీడీ యాజమాన్యం సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ, ధర్మేంద్ర గాందీ,**
**-బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులకు, వెయ్యి బీడీ కు 600/-కూలీ రేటు పెంచాలి**

కామారెడ్డి, మార్చ్ 23, ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ ఆధ్వర్యంలో నిజామాబాదు జిల్లా కేంద్రం లో బీడీ యాజమాన్యం సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, తమ్ముడు, శ్రీ, ప్రకాష్ ఉపాధ్యాయ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ, ధర్మేంద్ర గాందీ కి, డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది, అనంతరం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం, బిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు, రాష్ట్ర అధ్యక్షులు,మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకును తట్టుకోవడం కోసం బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులకు, ప్యాకర్లకు, బట్టి, చటన్, నెలసరి ఉద్యోగులకు, ప్రతి రెండు సంవత్సరాల కు ఒక్కసారి బీడీ యాజమాన్యం మూల వేతనాలు పెంచవల్సిఉంట్టుంది , కిందటి ఒప్పందం తేదీ-30-04-2026, నాటికి ముగుస్తుంది,,నూతన వేతనాల (కూలీ రెటు) ఒప్పందం, చేసుకోవాల్సి ఉంటుంది, అందుకని తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులకు ,వెయ్యి బీడీ లకు 600/-కూలీ పెంచాలని, బీడీ ప్యాకర్లు కు ఉన్న వేతనం పై,75% కూలీ పెంచాలని ,లేదా బీడీ ప్యాకర్లు కు నెల జీతాం 26000/-ఇవ్వాలని,, బీడీ ప్యాకర్లు కు సమన పనికి సమాన వేతనం ఇవ్వాలని, బట్టి, చటన్, నెల సరి ఉద్యోగులకు, నేలకు, 26000/- జీతాలు ఇవ్వాలని, బీడీ కార్మికులుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ ల్లో కరువు భత్యం, విడిఎ, కాకుండా 41,జిఓ ప్రకారం ఆరు నెలల కు ఒక్కసారి పెంచి, పాయింట్ కు 0-21, పైసలు ఇవ్వాలని, 41, జిఓ ప్రకారం బీడీ పరిశ్రమ లో పనిచేయు కార్మికులకు అందరికీ వేతనాలు ఇవ్వాలని, కార్మికుల అందరికి పి,యఫ్, ఇ,యస్,ఐ, సౌకర్యం కల్పించాలని, వెయ్యి బీడీ లకు సరిపోయే ఆకు ఇవ్వాలని, వెయ్యి బీడీ అకు మర్జిన్ 100,గ్రాము లకు పెంచాలని, లేబర్ లైసన్ ఖర్చులు బీడీ కార్మికుల దగ్గర వయసు చేయకుండా బీడీ యాజమాన్యమే బారించాలని, గతంలో మా యూనియన్ లో చేసుకున్న ఒప్పందం ప్రకారం కొన్ని బీడీ యాజమాన్యం వారు బీడీ కార్మికులకు కోందరు వెయ్యి బీడీ లకు , 3,రూ,ల,నుండి, 12,రూ,ల వరకు తక్కువ ఇస్తున్నారు, బకాయి లతో సహా ఇప్పించాలని,తదితర డిమాండ్ల తోకూడిన



నోటీసు ఇవ్వడం జరిగింది, త్వరలోనే బీడీ సేట్లతో మాట్లాడి,చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేస్తామని,బీడీ యాజమాన్యం అధ్యక్షులు, ప్రకాష్ ఉపాద్యయ, ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ ధర్మేంద్ర గాందీ హమి ఇచ్చారు, ఈ కార్యక్రమం లో తెలంగాణ బహుళ బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కే,శ్రీ హరి, రాష్ట్ర సహాయ కార్యదర్శి, ప్రభులింగం రాష్ట్ర, కోషదికారి, సైయ్యద్, రాష్ట్ర,కమిటీ, సభ్యులు, వేణు, డి,పోశట్టి, యస్,నర్సిములు, పి,శ్రీనివాస్, సాయిలు, మంజుళ, జమున,త దితరులతో పాటు, నిజామాబాదు, కామారెడ్డి, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్, నిర్మల్, జగిత్యాల తదితర జిల్లా ల బీడీ టేకేదార్లు పాల్గొన్నారు.

# అచ్చంపేట గురుకుల పాఠశాలలో వంటగ్యాస్ సమస్యలను పరిష్కరించాలి

**-ఏఐఎస్బిజిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్**

కామారెడ్డి, మార్చ్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లానిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో నెలకొన్న వంట గ్యాస్ సమస్యను అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు బైరపూర్ రవీందర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా పాఠశాలకు వంటగ్యాస్ సరఫర లేకపోవడంతో విద్యార్థుల మెనూ గాడి తప్పిందన్నారు.గతంలో ఇదే పాఠశాల జుక్కల్ మండల కేంద్రంలో ఉండేదని,అక్కడ వసతులు సరిగా లేకపోవడంతో దాన్ని అచ్చంపేటకు మార్చారని ఆయన గుర్తు చేశారు.గత ఐదేళ్లుగా ఇండెన్ గ్యాస్ స్థానంలో హెచ్ పి గ్యాస్ సరఫరా చేసిన నిజాంసాగర్ లోని వీరభద్ర ఏజెన్సీ నిర్వాహకుడు ప్రస్తుతం సరఫరా చేయలేనని చేతులెత్తేయడంతో విద్యార్థులకు వంట సమస్య ఏర్పడిందన్నారు. జుక్కల్ ఉన్నపుడు గతంలో ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నుండి హెచ్పిఏజెన్సీ కి మార్పిడి చేస్తే సరఫరా చేస్తానని చెప్పడంతో పాఠశాల నిర్వాహకులు ఈనెల 18న ఏజెన్సీ మార్పిడి పత్రం తీసుకువచ్చారు.వీరభద్ర ఏజెన్సీ నిర్వాహకుడు మార్పిడి పత్రాన్ని అంగీకరించకపోవడంతో రెంటికి చెడ్డ రేవడిలా సమస్య తయారైందని పాఠశాల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అటు ఇండేన్ గ్యాస్ సరఫరా లేక ఇటు హెచ్ పి గ్యాస్ సరఫరా లేక విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆయన ప్రభుత్వ తీరును




దుయ్యబట్టారు.గత వారం రోజులుగా పాఠశాలలో వంట గ్యాస్ సమస్య ఉన్నా,వివిధ పత్రికల్లో వార్తలు వచ్చినా, ఉన్నతాధికారులు పెడచెవిన పెడుతున్నారని ఆయన అధికారుల తీరుపై మండిపడ్డారు.రెండు రోజుల్లో గ్యాస్ కంపెనీలతో మాట్లాడి సమస్యను పరిష్కరించకుంటే పాఠశాల విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,దళిత,బహుజన సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ఎన్టిఆర్ విగ్రహం ముందు ఉన్న ప్రధాన రహదారి కల్వర్టు ఆక్రమణ

**-ప్రధాన రహదారిపై కల్వర్టు ఉన్నచోట ఎలాంటి నిర్మాణాలు చేయొద్దు**
**-పంచాయతీరాజ్, ఆర్అండ్బీ శాఖలు పట్టించుకోవడం లేదని ప్రజల ఆరోపణ**

మంగపేట, మార్చి 23( తెలంగాణ పత్రిక ):

మంగపేట మండల కేంద్రంలోఏటూరునాగారం బూర్గంపహాడ్ ప్రధాన రహదారి వెంబడి నూతనంగా నిర్మిస్తున్న ఎన్టిఆర్ విగ్రహం ముందు రోడ్డు ఇరువైపుల వర్షపునీరు పోవడానికి ఉన్న కల్వర్టుగోడ నిర్మాణం తొలగించి మట్టితో కప్పేసి చదును చేసి నాలాను మట్టితో కప్పి ఆక్రమించారు . దీనివలన వర్షాకాలం లో వర్షపు నీరు రోడ్లపైకి, ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతాయి అని దీనివలన ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మంగపేట లో ప్రధాన రహదారి వెంబడి ఇలా జరుగుతున్న సంబంధిత అధికారులు, ముఖ్యంగా పంచాయతీరాజ్, ఆర్అండ్బీ శాఖలు పట్టించుకోవడం లేదు అనే ఆరోపణలువెళు వెత్తుతున్నాయి. జాతీయ ప్రధాన రహదారిపై కల్వర్టు ఉన్నచోట ఎలాంటి నిర్మాణాలు చేయొద్దని చట్టం చెపుతున్న అధికారులు ఎలా అనుమతి ఇచ్చారు అనే సందేహం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి, వెంటనే ఆక్రమణకు గురైన కల్వర్టు



మరమ్మతులు, పూడికతీత పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఆక్రమణలకు గురైన కల్వర్టుల మీద ఉన్న నిర్మాణాలు వెంటనే అధికారులు వెంటనే తొలగించాలి అని ప్రజలు కోరుతున్నారు. కల్వర్టుల వద్ద ముందస్తు హెచ్చరిక బోర్డులు, రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి. కల్వర్టులు ఆక్రమణకు గురికాకుండా చూడటం అధికారుల బాధ్యత అని ప్రజలు అంటున్నారు.

# కామారెడ్డిలోఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

కామారెడ్డి ,మార్చ్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత కమ్యూనిస్టు పార్టీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్. అఖిల భారత విద్యార్థి సమైక్య కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ జిల్లా కో కన్వీనర్ . ఎల్. సంపత్ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వతంత్ర పోరాటంలో భగత్ సింగ్ రాజు గురు సుఖదేవ్ లాంటివారు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఇంగ్లీష్ ప్రభుత్వాన్ని గడగడానించారని వారన్నారు వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అదేవిధంగా భగత్ సింగ్ కలలు కన్నా రాజ్యం కోసం యువత పైన మనపై ఉన్నదని వారన్నారు అదేవిధంగా భగత్ సింగ్ యొక్క చరిత్రను పాఠ్యపుస్తకంలో చేర్చాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని పార డిమాండ్ చేశారు అదేవిధంగా ఆయన జయంతి వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారన్నారు నిర్వహించకుండా భగత్ సింగ్ లాంటి మహానుభావులు తయారవుతారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తలేవని వారు డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారన్నారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు ఎల్ దశరథ్ మాట్లాడుతూ భగత్ సింగ్ లాంటి మహనీయులు పలానా బ్రిటిష్ ప్రభుత్వం నుండి స్వతంత్రం తీసుకొచ్చారని ఉరిని సైతం ముద్దాడిన వీరులు భగత్ రాజు గురు సుకుదేవ్ లాంటి వీరులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అనారికంగా ఒప్పందం చేసుకొని ఉరిశిక్ష విధించడం జరిగిందని ఆయన అన్నారు ఇప్పుడు తెల్లదొరలు పోయి నల్ల దొరల పాలన కొనసాగుతుందని ఆయన అన్నారు భగత్ సింగ్ రాజు గురు సుగుదేవులు దేశాన్ని దోపిడి నుండి విముక్తి పరిచిన రోజు నిజమైన స్వతంత్రం అని వారన్నారని కానీ ఇప్పుడు ఒక మనిషిని మరొక మనిషి దోపిడీ చేస్తున్నారని శ్రమ దోపిడీ కార్మిక దోపిడీ ఇతర దోపిడీ అనేక రకాల దోపిడీలు చేస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా భగత్ సింగ్ చరిత్రను చదువుకునే పుస్తకాలలో పెట్టాలని వారి డిమాండ్ చేశారు అనంతరం ఆయనకు పూలదండలతో వివరాలు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ జిల్లా కోకన్వీనర్. ఎల్ సంపత్. ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ముధం ప్రవీణ్. ఏఐఎస్ఎఫ్ నాయకులు గణేష్ నిరంజన్ సాయి రాకేష్ రాజు సన్నీ సురేందర్ ఆనంద్ ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు . ఎల్. దశరథ్. ఏ ఐ ఎస్ ఎఫ్. మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పి బాలరాజ్ సిపిఐ జిల్లా నాయకులు ఎం మల్లేష్ శ్రీనివాస్ ఎండి రఫిక్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఆధునిక వసతులతో ప్రారంభించబోయే తెలంగాణ పబ్లిక్ స్కూల్ చండూరులో ఏర్పాటు చేయాలి

-ముదిగొండ ఆంజనేయులు

చండూర్ తెలంగాణ పత్రిక 23

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ విద్యాసంవత్సరం నుండి ఆధునిక వసతులతో ప్రారంభించబోయే తెలంగాణ పబ్లిక్ స్కూల్ TPS చండూర్ లో ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఈ బడులు ప్రీ-ప్రైమరీ నుండి 8వ తరగతి వరకు ప్రారంభమై, అనంతరం 9-12 తరగతులకు విస్తరిస్తాయని ఈ పాఠశాలల్లో AI బోధన, ఉచిత అల్పాహారం మరియు పూర్తి స్టూడెంట్ కిట్‌లు అందిస్తారని అన్నారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు అన్ని అర్హతలు ఉన్నాయని, చండూర్ హైస్కూల్ ని ఆధునికీకరించి టి పి యస్ గా ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలోని మునుగోడు లో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మర్రిగూడ నాంపల్లి లో మోడల్ స్కూల్, నారాయణపురం సర్వేల్ లో గురుకులం ఉన్నాయని, కేవలం చండూరు ప్రభుత్వవిద్యా పరంగా వెనుకబడి ఉన్నదని, కనీసం దీనినైనా ఇక్కడ ప్రారంభించాలని కోరారు. వీటి లక్ష్యం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం, ఈ పథకం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 500 కోట్లు కేటాయించారని, KG to PG (కిండర్ గార్టెన్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్) వరకు విద్యను అందించాలనేది ప్రధాన సంకల్పం కాబట్టి భారతీయ జనతా పార్టీ మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో టి పి యస్ కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, బిజెపి జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, వరికుప్పల గిరి, పార్టీ ప్రధాన కార్యదర్శులు ఆవుల అశోక్ యాదవ్, సోమ శంకర్, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య, మండల కార్యదర్శి దాసరి శంకర్, మున్సిపల్ నాయకులు మన్నెం ప్రవీణ్, దోటి శివ, భూతరాజు వేణు, మోర్చా అధ్యక్షులు పులిజాల రవీందర్, దోటి నరేష్, బూత్ అధ్యక్షులు నిమ్మల వెంకన్న, నాయకులు జక్కలి సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ కొరతతో పేదలకు కష్టాలు -- రైతుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యం

-అన్నవరపు కనకయ్య.

- గ్యాస్ లేక కట్టెల కోసం తిరగాల్సిన పరిస్థితి దాపురించింది.
- రైతుబంధు సమయానికి రాక ప్రస్తుతం వచ్చేవి వడ్డీకే సరిపోతున్నాయి.

తెలంగాణ పత్రిక, పినపాక ప్రతినిధి, మార్చి 23.

గ్యాస్ సరఫరా సమయానికి అందక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల సామాన్యులపై ఆర్థిక భారం మరింత పెరిగిందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య తీవ్రంగా విమర్శించారు. సోమవారం సాయంత్రం పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ, ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధరలు సాధారణ ప్రజలకు అందని ద్రవ్యంగా మారాయని అన్నారు. ఒకప్పుడు పేదలు కూడా సులభంగా వాడగలిగిన గ్యాస్ ఇప్పుడు భారంగా మారిందని పేర్కొన్నారు. గ్యాస్ బుకింగ్ చేసినప్పటికీ సమయానికి సరఫరా కాకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు మరింత ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టెల కోసం తిరగాల్సిన పరిస్థితి మళ్లీ వచ్చిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటిని అడ్డుకునేలా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా సబ్సిడీలు పెంచాలని, గ్యాస్ ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై కూడా కనకయ్య తీవ్రంగా స్పందించారు. వరి పంటకు బోనస్ ఇస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు చాలా మంది రైతుల ఖాతాల్లో ఆ మొత్తాన్ని జమ చేయలేదని ఆరోపించారు. రైతుల పక్షపాతిగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పంట చేతికి వచ్చినప్పటికీ కొనుగోలు కేంద్రాలను సమయానికి ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని తెలిపారు. మధ్యవర్తుల చేతిలో రైతులు దోపిడీకి గురవుతున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యమే దీనికి కారణమని అన్నారు. రైతుబంధు పథకం అమలు విషయంలో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. పంట వేసే సమయంలో అందాల్సిన రైతుబంధు సాయం పంట కోత సమయంలో ఇవ్వడం వల్ల రైతులు అప్పుల పాలవుతున్నారని చెప్పారు. ఇచ్చిన సాయం కూడా వడ్డీలకు సరిపోని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. ఇంకా రైతుబంధు ఎన్ని ఎకరాలకు ఇస్తారనే విషయంపై కూడా ప్రభుత్వానికి స్పష్టత లేదని కనకయ్య విమర్శించారు. రైతుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు కేవలం ప్రకటనలకే పరిమితమైపోయాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని సీపీఎం నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీ దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి ,మార్చి 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని కామారెడ్డి జిల్లా దోమకొండ మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి. పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు. డైరెక్టర్ గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ. ఎన్నికల హామీల ప్రకారం గా రైతుబంధును రైతు ఖాతాలో వేసినట్లు చెప్పారు. ప్రతి ఒక్క రైతుకు దశలవారీగా ఐదు ఖాతాలో జమ చేస్తామని వివరించారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో హామీలను అమలు చేయలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం కింద విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ మంజూరు చేయిస్తున్నాడని చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని వివరించారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పర్శ హన్మండ్లు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మొగులాల దేవరాజు గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా వారి కుటుంబాన్ని బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు పరామర్శించి, క్వింటల్ బియ్యం ను అందజేశారు.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఆయన వెంట ఉప సర్పంచ్ మెతుకు బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేట్టి రవి, వార్డు నెంబర్ గేరిగంటి నరేష్, ముదిరాజ్ సంఘము అధ్యక్షుడు చిరంజీ శంకర్, నాయకులు అంబటి దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రాజు కంప్యూటర్స్ అధినేత రాజు మృతి



తెలంగాణ పత్రిక, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మార్చి 23.

మణుగూరు మండలంలో విషాదం ఘటన చోటుచేసుకుంది. రాజు కంప్యూటర్స్ నిర్వహకుడు ఓబులాపూర్ రాజు సోమవారం ఉదయం ఆకస్మిక బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు. వేణు రెస్టారెంట్ సమీపంలో తన కంప్యూటర్ ఇన్స్టిట్యూషన్స్ కు వచ్చిన ఆయన ఉదయం క్లాస్ చెబుతూనే ఆకస్మికంగా అక్కడికక్కడే కుప్పకూలిపోయారు.గమనించిన స్నేహితులు, కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఏరియా 100 పడకల ఆసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ ఆయన మృతి చెందారు. ఆయన మరణ వార్తను తెలుసుకున్న న్యాయవాది, సామాజిక కార్య కర్త కర్నె రవి గాంధీనగర్ లోని రాజు స్వగృహానికి చేరుకొని ఆయన, మృత దేహానికి పూలమాల వేసి నివాళులు సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మణుగూరు ప్రాంతంలో పేదల కోసం కంప్యూటర్ విద్యను అందించడంలో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఈ లోటు భర్తీ చేయలేనిదని పేర్కొన్నారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజు మృతితో కుటుంబం అనాదగా మారిందని, ప్రభుత్వం అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది గౌడుగునూరి నాగార్జున రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్ కు,ఎంపీ బలరాం నాయక్ పరామర్శ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 23. (తెలంగాణ పత్రిక )

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని మచ్చల గ్రామపంచాయతీలోని తార్య తండా కి చెందిన,జాతీయ ఎస్టీ కమిషన్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన, మహబూబాబాద్ జిల్లా ఎంపీ పోరిక బలరాం నాయక్, వారితోపాటు గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, వారితో పాటు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న, గూడూరు మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ చంటి స్వామి, మహబూబాబాద్ జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, వార్డు సభ్యులు గార్లపాటి శిరీష, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

- మేజర్ గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గూడూరు కు చెందిన కస్నాబోయిన కొమురయ్య, చంద్రుగూడెం కు చెందిన మహమ్మద్ మదార్ బీ లు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా, వారిరువూరి స్వగృహాలకు వెళ్లి పార్థివదేహాలకు నివాళులు అర్పించి, వారిరువూరి కుటుంబాల సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ చంటి స్వామి, గూడూరు టౌన్ పార్టీ అధ్యక్షుడు రాసామల్ల యాకయ్య, వార్డు సభ్యులు చీరబోయిన కుమార్, గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు రూపురెడ్డి వెంకటరెడ్డి, తంగళ్ళపల్లి కృష్ణ, అంబరాజు సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి.

- నేషనల్స్‌కు ఎంపికైనా గురుకుల అమ్మాయి.
- బాక్సింగ్‌లో స్వర్ణ పతకం సాదించిన చేవెళ్ల గురుకుల పాఠశాలకు విద్యార్థిని స్నేహిత.
- రాష్ట్రంలో ప్రథమ స్థానం,నేషనల్స్‌కు ఎంపిక






రంగారెడ్డి, మార్చి 23(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

హైదరాబాద్‌లోని షేక్‌పేట్ జీహెచ్ఎం సి.స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన 7వ అండర్-17 జూనియర్ బాయ్స్ ఉ గర్ల్స్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2026 లో రంగారెడ్డి జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించిన కే.స్నేహిత అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించింది. ఈ విజయంతో ఆమె జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం 60-63 కేజీల విభాగంలో పోటీపడిన స్నేహిత తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ బాలికల చేవెళ్ల, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ప్రిన్సిపాల్ పి.మాలతి,సిబ్బంది విద్యారిని అభినందించారు. అలాగే సంస్థ కూడా స్నేహిత విజయాన్ని అభినందించింది. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఎల్లప్పుడూ తమ ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. అలాగే, స్నేహిత తండ్రి కావలి యాదయ్య ప్రోత్సాహాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇలాంటి తండ్రి ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. స్నేహిత సాధించిన ఈ విజయం పాఠశాలకే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా గర్వకారణంగా నిలిచింది.

# అంకెల గారడి “ బడ్జెట్ “ బురిడీ కొట్టింది..

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్

దేవరుప్పుల, మార్చి 23 (తెలంగాణ పత్రిక):



2026 - 2027 బడ్జెట్ అంకెల గారిడీ అని, అభయహస్తం కాదు బస్మాసుర హస్తం అయిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ అన్నారు. సోమవారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ అభయహస్తం లో 6 గ్యారెంటీ లు, 13 పథకాలు, 420 హామీలు ఉన్నాయన్నారు. దీంతో పాటు బీసీ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లు అమలుకాకపోగా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ సగం మందికి కూడా కాలేదన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి మగవారికి డబల్ రేట్లు చేసి దోచుకుం టున్నారన్నారు. వీటన్నింటికీ ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఎదురుచూడగా మొండి చేయి చూపించారన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీ లను ఆశల పల్లకిలో తీసుకెళ్లి, బీసీ లకు హామీలు అమలు చేయలేదన్నారు. బీసీలను రాజకీయ రిజర్వేషన్లు పేరిట మొదటి సంవత్సరం రోడ్ల మీద ధర్నాలు, రాస్తా రోకోలు తో రాజకీయ ఆర్థిక సామాజికంగా పైకి తీసుక పోతామని మైండ్ గేమ్ ఆడి, ఈ సంవత్సర బడ్జెట్ లో గుండు సున్నా చూపించారన్నారు. ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న ఓట్ల పని పూర్తి అయి గెలువగానే బోడి మల్లన్నగా చేస్తున్నారని విమర్శించారు. ప్రజల ఓట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, తడిగుడ్డతో గొంతు కోస్తున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా బీసీలంతా ఏకమై మీ బట్టలు ఊడదీసి మురికిస్తారని హెచ్చరించారు. బీసీల ఆత్మగౌరాన్ని దెబ్బతీసిన రేవంత్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో ఓట్లతో కర్రు కాల్చి వాతలు పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. అదేవిధంగా మహిళలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, యువతకు, రైతులకు, వికలాంగులకు ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదనీ,పైగా అబద్ధాల మీద అబద్ధాలు ఆడిన సీఎం భరథం పడతారన్నారు. అబద్ధాలు, దగా, మోసంలో మన దేశంలోనే కాదు ప్రపంచంలోనే మొదటి స్థానం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ ప్రభుత్వంలో స్థానిక పాలకుర్తి ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. దేవ రుప్పుల మండలం లోని తండాలు, గ్రామపంచాయతీలలో సిసి రోడ్లు డ్రైనేజీ పనుల పూర్తితో పాటు రోడ్లపై డివైడర్లను , దేవ రుప్పుల నుండి పాలకుర్తి రోడ్ల వెడల్పు పనులను పూర్తిచేసిన ఘనత మాజీ మంత్రి దయాకర్ రావుది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాలువల్లో నీళ్ల లేక చేతికి వచ్చిన పంట ఎండిపోయి రైతన్నలు అరిగోసలు పడుతున్నారన్నారు. కాకమ్మ కథలు చెప్పి, దొంగ 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి ఎవరిని పట్టించుకుంటున్నారన్నారు. మొన్న జరిగిన వాన కొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతరకు 1కోటి రూపాయలు నిధులు విడుదల చేశారని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఆ జాతరలో కనీస వసతులు ఉన్నాయా లేదా అని కూడా ఎమ్మెల్యే పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంజూరు చేసిన నిధులు దేవరుప్పుల మండలంలో 100కోట్లకు పైగా పనులు పెండింగ్‌లో ఉంచారన్నారు. ఇప్పటికే చాలా వరకు పనులను రద్దు చేశారన్నారు. ఈ నియోజకవర్గంలో నిధులు తెచ్చే ధైర్యం ఎమ్మెల్యేకు లేదని, అనుభవం కూడా లేదని, ఉత్త ప్రగల్భాల తో కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైన పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే అమలయ్యేటట్టు చూడాలని హితవు పలికారు. అభివృద్ధి ఆపిన వాళ్ళు ఓట్లను అడిగే అర్హత కోల్పోతారని హెచ్చరించారు. తప్పుడు విధానాలు ఇలాగే కొనసాగుతే రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వ మల్లేశం, చింత రవి, కొల్లూరు సోమయ్య, సుదిగెల హనుమంతు, కూతాటి నరసింహులు, మల్లిపెద్ది శ్రీనివాసరెడ్డి, కారు పోతుల భిక్షపతి, తోటకూరి కిష్టయ్య, కారు పోతుల యాదగిరి, జోగు సోమనర్సయ్య, బానోతు నవీన్, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలి





- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 23

జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ, పౌర సరఫరా, అటవీ, శ్రీ శిశ సంక్షేమ శాఖలు అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నాహాలు చేయాలని అధికారులు ఆదేశించారు. ఏప్రిల్ 15 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. యాసంగి (రబీ)లో 4,45,466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని స్వీకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మెదక్ జిల్లాలో వనమహోత్స వంలో కార్యక్రమంలో లక్ష్యంగా మొక్కలు నాటి వాటి సంరక్షించాల్సిన బాధ్యత అధికారుల ది అన్నారు. ఈ సంవత్సరం వన మహోత్సవ కార్యక్రమంలో మెదక్ జిల్లాకు 31.7 లక్షల మొక్కలు నాటాలని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పటిష్ట కార్యచరణ తో సిద్ధంగా ఉండాలన్నారు. జూలై మొదటి వారంలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సరీలలో ఎక్కడెక్కడ మొక్కలు లభ్యమవుతాయి ఏ ఏ మొక్కలు నాటాల్ని ఉంటుంది అలాగే 2027 టార్గెట్, 2028 లక్ష్యాలను నిర్దేశించుకుని చర్యలు చేపట్టాలన్నారు. బాల్య వివాహాలు నిషేధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. తక్కువ బరువు, ఎత్తు కలిగిన చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. తక్కువ బరువు, ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి, దరఖాస్తులను పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారులు పాల్గొన్నారు.

## సమస్య. మీద పరిష్కారం మాది ప్రజలు. ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ ప్రతి మాసింగ్

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 23



ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం. దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అధికారులు దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారం లో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ రాణించాలి బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ /మార్చి /23 ( తెలంగాణ పత్రిక):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ కార్తికేయ గ్రౌండ్స్ లో వడ్డెర సంఘం వారి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడా పోటీల్లో రాణించాలని, గెలుపు కంటే క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, క్రమశిక్షణలే ఎక్కువ విలువైనవని తెలిపారు. తమ నైపుణ్యాలలో ప్రదర్శించడానికి శాశ్వత స్నేహబంధాలను పెంపొందించుకోవడానికి లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని జట్టుకు విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ టోర్నమెంటు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మున్సిపల్ బీఆర్ఎస్ యువ నాయకులు,గడ్డె గణేష్, కుమార్ యాదవ్, అరికెల సురేష్ ముదిరాజ్ మరియు బౌరంపేట బీఆర్ఎస్ యువ నాయకులు కుమ్మరి మల్లేష్, వి.తిరుపతి, రాజు, బాల్‌రాజ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాలను కస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ జిల్లా.ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 23

జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల లో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకం గా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయం తో పని చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కో కుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని సూచించారు. పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, సెల్‌ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు





మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 23

మెదక్ చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసు కుని, అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతూ ప్రజల్లో పోలీస్ శాఖ పై నమ్మకం రోజురోజుకు పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీసుల ను సంప్రదించాలని సూచించారు.

## ఎన్ ఆర్ జి ఎస్ పథకం కింద మంజూరైన పదిలక్షల సిసి రోడ్డు నిర్మాణ పనుల





- భూమి పూజ చేసిన గజగట్లపల్లి గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ చిన్నశంకరంపేట్. సర్పంచ్ ల.ఫోరం మండల ఉపాధ్యక్షుడు బండారి నాగభూషణం

మెదక్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చి 23

ఐరెని వెంకట్ ఇంటి నుంచి ఎరుకల నర్సింలు ఇంటివరకు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు 10 లక్షల సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేసినందుకు వారికి పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బర్మల రాజు మాజీ సర్పంచ్ కందుకూరు మీనా రవీందర్ పంచాయతీ కార్యదర్శి సంతోష్ వార్డు సభ్యులు కొండని పద్మ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఐరేని నరేష్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పసల చంద్రశేఖర్ గిర్కల యాదగిరి సీనియర్ నాయకులు ముంద్రాతి శంకర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రెడ్డి ప్రవీణ్ సత్యనారాయణ శివకుమార్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆన్యాయాన్ని ఎదిరించడమే భగత్ సింగ్ కు ఇచ్చే నివాళి

- సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ /మార్చ్ /23 (తెలంగాణ పత్రిక):

భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా నేడు సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ భగత్ సింగ్ మార్గ్ లో ఉన్న భగత్ సింగ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భం గా ఉమామహేష్ మాట్లాడుతూ నేటి యువత కుల, మత రాజకీయాల ను ప్రోత్సహించకుండా భగత్ సింగ్ ఆశించిన సమసమాజ నిర్మాణం కోసం యువత నడుం బిగించాలని, సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను ఎప్పటిక ప్పుడు ప్రశ్నిస్తూ ఉంటే ప్రజల్లో చైతన్యం వచ్చి ప్రజల హక్కులను కాపాడ బడతాయని అప్పుడే భగత్సింగ్,రాజ్ గురు మరియు సుఖ్ దేవ్‌లు కోరుకున్నటు వంటి సమ సమాజం నిర్మాణం అవుతుందని అదే మనం ఆ వీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ దేశం నుండి తెల్లదొరలు పోయి నల్ల దొరలు రావడమే లక్ష్యం కాకూడదని ఈ దేశంలో ఉన్నటువంటి సహజ సంపదలన్నీ ప్రజలకే చెందాలని ఎవరు కూడా దోపిడీకి గురి కావద్దని అందరూ సమానత్వం తో బతకాలని కోరుకొని ఆరోజు భగత్ సింగ్ ఈ దేశం కు స్వాతంత్రం కోసం నూనుగు మీసాల వయసులోనే ఉరితాడును ముద్దాడిన గొప్ప విప్లవకారుడు అని అన్నారు. అలాంటిది నేడు ఎటువంటి త్యాగాలు చేయకుండా బ్రిటిష్ వారి కోసం ప్రజలను ఉద్యోగాల్లోకి చేరాలని పిలుపులించినటువంటి, మత సంస్థలను స్థాపించినటువంటి సావర్కర్ లాంటి వారి ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ దేశ యువతలో స్ఫూర్తినిచ్చినటువంటి కొమరం భీమ్, ఛత్రపతి శివాజీ, అశ్వకుల్లా ఖాన్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్,



సుభాష్ చంద్రబోస్ లాంటి వీరుల చరిత్రలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై మేధావుల పై ఉపాధ్యాయులపై ఉందని అందుకు సిద్ధం కావాలని అన్నారు లేకపోతే ప్రజలు మూడత్వంలో మునిగి ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయి మరోసారి బానిసలుగా మారే ప్రమాదం ఉన్నదని కావున విప్లవ వీరుల చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శి హరినాథ్ రావు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు శాఖ కార్యదర్శిలు సహదేవరెడ్డి, నరసింహారెడ్డి,రవి యువజన సంఘం నాయకులు మజ్జి గౌరీ, మారెప్ప, సోమయ్య, సామెల్, ఆశప్ప ఇమామ్, బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరలక్ష్మి దంపతులను సన్మానించిన సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి.



రంగారెడ్డి,మార్చి 23(తెలంగాణ పత్రిక ప్రతినిధి):

రంగారెడ్డి జిల్లా పోమాల్ పల్లి గ్రామ యువ నాయకులు 5వ వార్డు సభ్యులు నిదురం వరలక్ష్మి రోషయ్య యాదవ్ ల వివాహ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం దంపతులను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి,మాజి సర్పంచ్ బుర్రి అంజమ్మ వెంకట్ రెడ్డి.సర్పంచ్ వెంట వార్డు సభ్యులు చాకలి అనిత కృష్ణయ్య,జర్నలిస్ట్ బాలు,కట్కేల బాలరాజ్ ముదిరాజ్, ఉన్నారు.

## ఓబీసీ విభాగం చైర్మన్‌గా ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం.

-శుభాకాంక్షలు తెలిపిన కేశంపేట మాజీ జెడ్పీటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి



రంగారెడ్డి,మార్చి 23(తెలంగాణ పత్రిక ప్రతినిధి):

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్‌గా నియమితులైన షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రమాణ స్వీకారం సందర్భంగా సోమవారం ప్రత్యేకంగా కలుసుకున్న కేశంపేట మాజీ జెడ్పీటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గాంధీభవన్ లో కలుసుకుని శాలువాతో సన్మానించి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్టీకి, ముఖ్యంగా ఓబీసీ వర్గాల అభివృద్ధికి శంకర్ నాయకత్వం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడంలో ఆయనకు ఉన్న అనుభవం,కృషి ఈ కొత్త బాధ్యతలో మరింత ప్రతిఫలిస్తుందని తెలిపారు. అలాగే, శంకర్ ఈ పదవిలో విజయవంతంగా పనిచేసి పార్టీకి, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో బూత్ స్థాయి అధికారులకు శిక్షణ

- మెదక్ ఆర్డీవో రమాదేవి



తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా ప్రతినిధి మార్చ్ 23

మెదక్ మండలంలో 64 పోలింగ్ స్టేషన్లకు 64 మంది బూత్ లెవెల్ అధికారులు, హాజరయ్యారని తెలిపారు. ఓటర్ జాబితా తయారీలో తీసు కోవాల్సిన జాగ్రత్తలు, విధుల నిర్వహణ పై అవగాహన కల్పించారు. ఫారం-6, 7, 8ల ప్రాధాన్యత, ఓటర్ల నమోదు విధానం, ఓటర్ జాబితాలో కచ్చితత్వం, డిజిటల్ టూల్స్ వినియోగం, ఎన్నికల నియమావళి పై అవగహన వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆర్డీవో సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు డిప్యూటీ తాసిల్దార్ మహేందర్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పందనకు వందనం తొలగించిన విరిగిన విద్యుత్ స్తంభం.

- హార్ష్యం వ్యక్తం చేస్తున్న వాహనదారులు.



రంగారెడ్డి,మార్చి 23(తెలంగాణ పత్రిక ప్రతినిధి):

విరిగిన విద్యుత్ స్తంభం పొంచి ఉన్న ప్రమాదకరంగా అనే వార్తకు ఎట్టకేలకు అధికారులు స్పందించి తొలగించడం జరిగింది. ఫరూక్ నగర్ మండలం కమ్మదనం గ్రామం షాద్ నగర్ వైపు వెళ్లే దారిలో మూలమలువు వద్ద విద్యుత్ స్తంభం విరిగి, ప్రమాదకరంగా తయారయ్యిందనే వార్తకు మన అధికారులు నేటి సోమవారం ఉదయం తొలగించి, కొత్త విద్యుత్ స్తంభం వేయడం జరిగింది. ప్రజాప్రతినిధుల సహకారం ద్వారా అధికారులు తక్షణమే స్పందించి చొరవ తీసుకోవడం పట్ల అటు వాహనదారులు,గ్రామ ప్రజలు హార్ష్యం వ్యక్తం చేస్తున్నారు.ఏదైమైనా అధికారులు అనుకుంటే ఏదైనా సాధ్యమే అనే దానికి మరో నిదర్శనం...అధికారులకు,సిబ్బందికి వాహనదారులు,ప్రజల నుండి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నారు.